## తగ్గిన బంగారం ధరలు

బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు దూసుకెళ్తున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి, వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరిగిన విషయం తెలిసిందే.. బంగారం ధర పదిగ్రాములు ఏకంగా లక్షా 3 వేలు దాటింది. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు దూసుకెళ్తున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి, వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరిగిన విషయం తెలిసిందే.. బంగారం ధర పదిగ్రాములు ఏకంగా లక్షా 3 వేలు దాటింది.. ఈ క్రమంలోనే.. బంగారం ధరలు తాజాగా తగ్గాయి.. ఆగస్టు 11 సోమవారం ఉదయం నమోదైన ధరల ప్రకారం.. దేశియంగా బంగారం ధర పది గ్రాములపై రూ.760 మేర ధర తగ్గింది. 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.760 మేర ధర తగ్గి.. రూ.1,02,280 గా ఉంది.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.700 మేర ధర తగ్గి.. రూ.93,750 కి


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 మంగళవారం 12 ఆగస్టు 2025 సంపుటి: 01, సంచిక : 79



విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య
www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## ఇక కొత్త ఆదాయ పన్ను చట్టం

- బిల్లును ఆమోదించిన లోక్‌సభ
- కొత్త చట్టంలో ఆలస్యంగా రిటర్న్‌లు ఫైల్ చేసినా రిఫండ్స్



## నేడే పార్లమెంట్ నిరవధిక వాయిదా

- వారం ముందుగానే వాయిదాకు కేంద్రం నిర్ణయం!
- ప్రతిపక్షాల నిరసనలతో ఆత్మరక్షణలో ప్రభుత్వం



## సైబర్ మోసాలపై కేంద్రం నజర్

- పైలెట్ ప్రాజెక్టుకు తెలంగాణ ఎంపిక
- త్వరలో రాష్ట్రంలో ఒక రోజంతా సెమినార్
- దేశ ప్రజల్లో చైతన్యానికి కార్యక్రమాలు

# ఏం చేద్దాం




### బీసీ రిజర్వేషన్లపై పార్టీ పరంగా 42% ప్రకటించి ముందుకెళ్దామా?

- కోర్టును మరింత సమయం కోరదామా?
- రేవంత్‌రెడ్డి, మహేశ్‌గౌడ్ భేటీలో చర్చ
- రాజకీయ వ్యవహారాల కమిటీలో నిర్ణయం
- వారం రోజుల్లో నామినేటెడ్ పదవుల భర్తీ!
- 23 నుంచి ప్రజాపథం పునఃప్రారంభం
- ముఖ్యమంత్రి పాల్గొనే అవకాశం!

**సూర్య హైదరాబాద్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో చర్చించి, నిర్ణయం తీసుకోనున్నారు. మెజారిటీ సభ్యుల అభిప్రాయం మేరకు రిజర్వేషన్లపై ముందుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నిర్ణయించారు. ఈ నెల 16 లేదా 17న పీఏసీ సమావేశాన్ని నిర్వహించాలని భావిస్తున్నారు. మహేశ్‌గౌడ్ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. స్థానిక ఎన్నికలు, నామినేటెడ్ పదవులు, ఇతర అంశాలపై చర్చించారు. స్థానిక ఎన్నికల నిర్వహణకు కోర్టు ఇచ్చిన గడువు ముంచుకొస్తున్న నేపథ్యంలో ఎలా ముందుకు వెళ్లాలన్నదానిపై సమాలోచనలు జరిపారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు, పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచుతూ తెచ్చిన ఆర్డినెన్సు రెండూ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశం చర్చకు వచ్చింది. ఈ విషయాన్ని కోర్టుకు నివేదించి.. స్థానిక ఎన్నికల నిర్వహణకు మరికొంత గడువు - మిగతా2లో



## ప్రజల గుండెల్లో నిలిచిపోవాలి

- ఆ విధంగా పనులు చేయాలి.. ఎస్ఆర్ శంకరన్‌లాగా పేరు తెచ్చుకోవాలి
- ఎక్కడ.. ఏ హోదాలో ఉన్నా రాష్ట్రానికి సహకారం అందించాలి: డిప్యూటీ సీఎం భట్టి
- యూపీఎస్సీ మెయిన్స్‌కు ఎంపికైన 178 మందికి 'అభయహస్తం' ఉపకార వేతనాలు

# యూరియా ఎడాపెడా!

- దక్షిణాదిలో కర్ణాటక తర్వాత ఎక్కువగా వినియోగిస్తోంది మనమే
- ఖరీఫ్‌లో కర్ణాటకలో 11.17 లక్షల మెట్రిక్ టన్నుల వాడకం
- 9.80 ఎల్ఎంటీలతో రెండోస్థానంలో తెలంగాణ
- దేశంలో అత్యధికంగా యూపీలో 40 ఎల్ఎంటీల యూరియా వాడకం



**సూర్య హైదరాబాద్**

దేశంలో ఏటా యూరి యా వినియోగం పెరిగిపోతోంది. అనేక రాష్ట్రాల్లో ఎరువులు, అందునా యూరియా వాడకం ఎక్కువగా ఉంటోంది. తెలంగాణలో సైతం అధిక యూరియా వినియో గం నమోదవుతుండగా.. దక్షిణాది రాష్ట్రాలను పరిగణనలోకి తీసుకుంటే తెలంగాణ రెండోస్థానంలో ఉండడం గమనార్హం. ఖరీఫ్ సీజన్‌లో యూరియా, డీఏపీ, ఎంఓపీ, కాంప్లెక్స్, ఎస్ఎస్‌పీ వంటి ఎరువులను అత్యధికంగా కర్ణాటక 26.75 లక్షల మెట్రిక్ టన్నులు - మిగతా2లో

# స్పీకర్‌పై ఒత్తిడి పెంచాలి



- ఎమ్మెల్సీల ఫిరాయింపుపై త్వరలో పిటిషన్ వేయాలి
- బీఆర్ఎస్ ముఖ్య నేతలకు కేసీఆర్ ఆదేశం
- బీసీ రిజర్వేషన్ల పెంపుపై సర్కారు చేతులెత్తేసిందని వ్యాఖ్య
- 14న బీసీల కదన భేరి ఏర్పాట్లపైనా చర్చ

**సూర్య హైదరాబాద్**

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటుకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో అసెంబ్లీ స్పీకర్‌పై ఒత్తిడి పెంచాలని బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు పార్టీ ముఖ్య నేతలను ఆదేశించారు. మరోవైపు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్సీలపై సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు జరుగుతున్న సన్నద్ధతపై ఆరా తీశారు. ఢిల్లీలో న్యాయవాదులు కోరిన విధంగా పూర్తి సమాచారాన్ని వీలైనంత త్వరగా సిద్ధం చేసి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని కేటీఆర్‌ను ఆదేశించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్‌తో కేసీఆర్ - మిగతా2లో

## వేతనాల తగ్గింపుపై మార్షల్స్ సామూహిక రాజీనామా

- వెంటనే స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్
- పూర్తి వేతనాలు ఇస్తామని స్పష్టీకరణ





## పదిలో ముగ్గురే గ్రాడ్యుయేట్లు!

- యూత్‌లో 31% మందికే డిగ్రీ, ఆపై చదువులు
- మిగిలిన వారంతా ఇంటర్/డిప్లొమాకే పరిమితం
- ఉన్నత చదువులకు పల్లె యువత చాలా దూరం
- నిరక్షరాస్యులుగా 1.3 కోట్ల మంది యువత

# కదం తొక్కిన విపక్షం





- ఓట్ల చోరీ, ఎస్ఐఆర్‌పై 300 మంది ఎంపీల నిరసన
- పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయానికి.. ఇండియా కూటమి ఎంపీల భారీ నిరసన ప్రదర్శన
- ర్యాలీలో పాల్గొన్న లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు
- మధ్యలోనే అడ్డుకుని నిర్బంధించిన ఢిల్లీ పోలీసులు
- బారికేడ్లు ఎక్కి నిరసన తెలిపిన మహిళా ఎంపీలు
- పోలీసులతో వాగ్వాదం.. తోపులాట.. తీవ్ర ఉద్రిక్తత
- రాహుల్, ఖర్గే, ప్రియాంక సహా పలువురు నేతల అరెసు

# స్పీకర్‌పై ఒత్తిడి పెంచాలి

-మొదటిపేజీ తరువాయి
సోమవారం ఎర్రవల్లి నివాసంలో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై ఆయన చర్చించినట్లు బీఆర్‌ఎస్ వర్గాలు వెల్లడించాయి.

**స్థానిక ఎన్నికలు.. బీసీ రిజర్వేషన్లు**
రాష్ట్ర ప్రభుత్వ స్థానిక ఎన్నికల సన్నద్ధతపై చర్చించడంతో పాటు బీసీ రిజర్వేషన్ల పెంపుదలకు సంబంధించిన పరిణామాలు భేటీలో ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంలో ప్రభుత్వం ఇప్పటికే చేతులెత్తేసిందని కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. పార్టీ పరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే అవకాశముందని సమావేశంలో నేతలు అంచనా వేశారు. ఈ నెల 14న కరీంనగర్ వేదికగా బీఆర్‌ఎస్ నిర్వహించే 'బీసీల కదన భేరి' సభ ఏర్పాట్లపైనా చర్చించారు. సభలో రిజర్వేషన్ల అంశాన్ని బలంగా ప్రస్తావించి కాంగ్రెస్ వైఖరిని ఎండగట్టాలని కేసీఆర్ ఆదేశించారు.

**బనకచర్లపై దిశా నిర్దేశం**
ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్టుపై ఇటీవల ఢిల్లీలో



న్యాయ నిపుణులతో హరీశ్ జరిపిన సంప్రదింపులకు సంబంధించి చర్చ జరిగినట్లు తెలిసింది. జాతీయ స్థాయిలో ఏపీ సీఎం చంద్రబాబు వేస్తున్న ఎత్తుగడలకు పార్టీ పరంగా చెక్ పెట్టేలా ఎలాంటి వ్యూహం అనుసరించాలనే అంశంపై కేసీఆర్ దిశా నిర్దేశం చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

**అసెంబ్లీ సమావేశాలకు సన్నద్ధతపై చర్చ**
స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటనకు ముందే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయని కేసీఆర్ అభిప్రాయపడినట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెడితే అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించినట్లు తెలిసింది. దీనిపై చర్చకు బీఆర్‌ఎస్ సిద్ధంగా ఉందని కేసీఆర్ వెల్లడించినట్లు సమాచారం.

**విలీనం ప్రచారాన్ని తిప్పికొట్టాలి**
'ఉద్యమ పార్టీగా ప్రస్థానం ప్రారంభించి పదేళ్లు అధికారంలో కొనసాగి, ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యలపై బీఆర్‌ఎస్ నిరంతర పోరాటం చేస్తోంది. కానీ బీజేపీలో బీఆర్‌ఎస్ విలీనం అవుతోందని కొందరు ఉద్దేశపూర్వక ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో కేడర్‌కు తప్పుడు సంకేతాలు వెళ్లక ముందే విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టండి..' అని బీఆర్‌ఎస్ అధినేత ఆదేశించారు.

# యూరియా ఎడాపెడా!

-మొదటిపేజీ తరువాయి
(ఎల్ఎంటీ) వినియోగిస్తుండగా, అందులో ఒక్క యూరియా వినియోగమే 11.17 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. ఇక కర్ణాటక తరువాత తెలంగాణలో ఒక సీజన్‌లో మొత్తం 23.75 ఎల్ఎంటీల మేర ఎరువులు వినియోగిస్తుండగా..అందులో యూరియా 9.80 ఎల్ఎంటీలు ఉండటం గమనార్హం. ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చే కేరళ రాష్ట్రంలో మాత్రమే ఎరువుల వాడకం అతి తక్కువగా ఉంది. ఈ రాష్ట్రంలో ఖరీఫ్‌లో వినియోగించే యూరియా కేవలం 52 వేల మెట్రిక్ టన్నులే కావడం కావడం విశేషం. డీఏపీ, ఎంఓపీ, కాంప్లెక్, ఎస్ఎస్‌పీ ఎరువుల వినియోగం కూడా ఈ రాష్ట్రంలో అతితక్కువగా ఉంది. ఏపీలో 6.22 ఎల్ఎంటీ, తమిళనాడులో 4.37 ఎల్ఎంటీ యూరియాను వినియోగిస్తుండగా, పాండిచ్చేరీలో 6 వేల టన్నులను మాత్రమే వాడుతున్నారు.

**ఉత్తరప్రదేశ్ టాప్**
కేంద్ర ప్రభుత్వం 2025%–%26 సంవత్సరానికి యూరియా కోసం రూ.1.19 లక్షల కోట్లు వెచ్చించాలని నిర్ణయించింది. ఇందులో ఇప్పటికే రూ.30,940 కోట్లు సబ్సిడీ విడుదల చేసింది. దేశంలో యూరియాతో పాటు ఎరువుల వినియోగం ఏయేటికాయేడు పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్న కేంద్రం.. యూరియాపై ఒకవైపు రూ.లక్షల కోట్లు భరిస్తూనే సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా ప్రయత్నాలు చేస్తోంది. సేంద్రీయ ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయంపై కేంద్ర ప్రభుత్వం, వ్యవసాయ



పరిశోధన సంస్థలు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, రైతులు అధిక దిగుబడి లక్ష్యంగా ఎరువులు ఎక్కువగా వినియోగిస్తున్నారు. దేశంలో ఉత్తరప్రదేశ్ ఎరువుల వినియోగంలో అగ్రభాగాన ఉంది. ఈ రాష్ట్రంలో కేవలం ఒక సీజన్‌కు 40 ఎల్ఎంటీల చొప్పున యూరియా వినియోగిస్తున్నారు. ఇక దేశ పశ్చిమ ప్రాంతంలోని గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గోవాల్లో 61.71 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వినియోగిస్తున్నారు. గోవాలో అతి తక్కువగా కేవలం వెయ్యి మెట్రిక్ టన్నులే వినియోగిస్తుండడం గమనార్హం. తూర్పు ప్రాంత రాష్ట్రాల్లో బిహార్‌లో అత్యధికంగా 10.32 ఎల్ఎంటీ యూరియాను వినియోగిస్తున్నారు. ఈశాన్య రాష్ట్రాలకు సంబంధించి సిక్కిం, నాగాలాండ్‌లలో అసలు ఎరువులే వినియోగించడం లేదు.

# రైల్వే బైపాస్ బాట!

హైదరాబాద్
పర్లి వికారాబాద్ రైలు మార్గం గుండా వచ్చే రైలు వాడీ మార్గంలోకి మళ్లాలంటే.. వికారాబాద్ స్టేషన్‌కు చేరుకుని అక్కడ ఇంజిన్‌ను విడదీసి రివర్స్ చేసి రైలుకు మరోవైపు జత చేస్తే కాని రాలేని దుస్థితి. ఈ తంతు పూర్తి కావాలంటే గంటన్నర నుంచి రెండు గంటలు పడుతుంది. అప్పటివరకు రైలు అక్కడ నిలిచి ఉండాల్సిందే. అదే సమయానికి వేరే రైళ్లు ప్రయాణిస్తుంటే ఈ వేచి ఉండే సమయం ఎక్కువగా ఉంటుంది, ట్రాఫిక్ లేకుంటే గంటన్నరలో పూర్తవుతుంది. అంటే ఆ రైలు గమ్యం చేరటానికి పట్టే ప్రయాణ సమయానికి ఇది అదనం అన్నమాట.

**ఆదాకానున్న సమయం**
రెండు రైల్వే లైన్లు అనుసంధానమవుతున్నప్పుడు వాటి నుంచి వచ్చిపోయే రైళ్లు పరస్పరం లైన్లు మారేందుకు వీలుగా అనుసంధాన లైన్లు ఉండాలి. కానీ, దశాబ్దాల క్రితం లైన్లు నిర్మించినప్పుడు ఈ అనుసంధానం ఒకవైపే ఏర్పాటు చేశారు. మరోవైపు వెళ్లాలంటే.. రైలు నేరుగా వచ్చి అక్కడి స్టేషన్‌లో ఆగి ఇంజిన్‌ను మరోవైపు మార్చుకుని వెనక్కు ప్రయాణించాల్సి ఉంటుంది. ఇన్నేళ్ల తర్వాత ఈ సమస్యను చక్కదిద్దాలని రైల్వే శాఖ నిర్ణయించి, అన్ని అనుసంధానాల వద్ద ప్రత్యేకంగా బైపాస్ లైన్లను నిర్మించాలని నిర్ణయించింది. ఫలితంగా ప్రయాణ సమయంలో భారీ ఆదా కానుంది. కొన్ని రూట్లలో ఈ ఆదా గంట ఉంటే, కొన్ని రూట్లలో రెండు గంటలు ఉండనుంది. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ప్రస్తుతం రూ.1.15 లక్షల కోట్లతో మౌలిక వసతుల పనులు జరుగుతున్నాయి. ఇందులో తెలంగాణలో దాదాపు రూ.45 వేల కోట్లతో పనులు జరుగుతున్నాయి. వాటిలో ఈ బైపాస్ లైన్లు కూడా ఉన్నాయి.



**ప్రధాన బైపాస్ లైన్లు ఇవే..**
నిజామాబాద్ బైపాస్: ప్రస్తుతం సికింద్రాబాద్%–%కరీంనగర్ మధ్య డైరెక్ట్ లైన్ లేదు. ఫలితంగా సికింద్రాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లాలన్నా, కరీంనగర్ నుంచి సికింద్రాబాద్ రావాలన్నా.. రైళ్లు నిజామాబాద్ స్టేషన్‌కు చేరుకుని అక్కడ ఇంజిన్లను రివర్స్ చేసుకుని ముందుకు సాగాల్సి వస్తోంది. దీనివల్ల ఒక్కో రైలుకు సగటున 71 నిమిషాల సమయం వృథా అవుతోందని అధికారులు గుర్తించారు. దీనికి విరుగుడుగా ఇప్పుడు కరీంనగర్%–%నిజామాబాద్ మార్గంలోని మామిడిపల్లి%–% సికింద్రాబాద్%–%నిజామాబాద్ మార్గంలోని డిచ్‌పల్లి మధ్య రెండు లైన్లను అనుసంధానిస్తూ రూ.121.97 కోట్ల వ్యయంతో 1.55 కి.మీ. నిడివితో బైపాస్ లైన్ ప్రతిపాదించారు.

పెద్దపల్లి బైపాస్ లైన్: కాజీపేట నుంచి కరీంనగర్ వెళ్లాలంటే పెద్దపల్లి స్టేషన్‌కు వచ్చి ఇంజిన్ రివర్స్ చేసుకుని వెళ్లాల్సి వస్తోంది. ఇప్పుడు ఆ సమస్య లేకుండా పెద్దపల్లి%–%కొత్తపల్లి మధ్య కరీంనగర్ లైన్‌తో బైపాస్ లైన్ ద్వారా అనుసంధానించారు. 2.17 కి.మీ. నిడివి ఉండే ఈ లైన్‌ను రూ.37 కోట్లతో నిర్మించారు. ఇటీవలే ఈ లైన్ అందుబాటులోకి వచ్చింది.

వికారాబాద్ బైపాస్ లైన్: సికింద్రాబాద్%–%వాడీ, వికారాబాద్%–%పర్లి మార్గాలను అనుసంధానిస్తూ బైపాస్ లైన్‌ను నిర్మిస్తున్నారు. పర్లి నుంచి వాడీ వైపు వెళ్లే రైళ్లు వికారాబాద్ స్టేషన్‌లో రివర్స్ చేసుకునే బాధ తప్పనుంది.

పెండ్యాల%–%హసన్‌పర్తి బైపాస్ లైన్: పెద్దపల్లి నుంచి హసన్‌పర్తి మీదుగా వచ్చే రైళ్లు సికింద్రాబాద్ వెళ్లాలంటే కాజీపేట్ స్టేషన్ మీదుగా రావాల్సి వస్తోంది. గ్రాండ్ ట్రంక్ రూట్ కావటంతో నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులు, సరుకు రవాణా రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. అన్నీ కాజీపేట జంక్షన్ మీదుగా రావాల్సి రావటంతో విపరీతమైన రద్దీ ఏర్పడి రైళ్లను స్టేషన్ బయటే కాసేపు నిలిపేయాల్సి వస్తోంది. దీనికి విరుగుడుగా హసన్‌పర్తి వద్ద బైపాస్ లైన్‌ను ప్రారంభించి ధర్మసాగర్%–%నస్కల్ మీదుగా నిర్మించి కాజీపేట%–%సికింద్రాబాద్ లైన్‌లో కలుపుతారు. దీనివల్ల.. పెద్దపల్లి కరీంనగర్ నుంచి వచ్చే రైళ్లు కాజీపేట స్టేషన్ వరకు వెళ్లకుండా హసన్‌పర్తి నుంచి బైపాస్ మీదుగా మళ్లీ సికింద్రాబాద్ వైపు వస్తాయి.

విష్ణుపురం బైపాస్ లైన్: కాజీపేట%–%విజయవాడ లైన్‌లోని మోటమర్రి నుంచి గుంటూరు%–%సికింద్రాబాద్ లైన్లోని విష్ణుపురంను అనుసంధానిస్తూ గూడ్స్ లైన్ ఉంది. దీన్ని త్వరలో ప్రయాణికుల రైళ్ల కోసమూ వినియోగించాలని భావిస్తున్నారు. మోటమర్రి నుంచి జాప్‌పహాడ్ మీదుగా వచ్చే రైళ్లు సికింద్రాబాద్ వైపు రావాలంటే విష్ణుపురం స్టేషన్లో ఇంజిన్లను రివర్స్ చేసుకోవాల్సి వస్తోంది. ఈ బాధ లేకుండా ఆ మార్గంలో వచ్చే రైళ్లు విష్ణుపురం వెళ్లాల్సిన అవసరం లేకుండా సికింద్రాబాద్ లైన్‌తో బైపాస్ లైన్ ద్వారా అనుసంధానిస్తారు.

## ఏం చేద్దాం

-మొదటిపేజీ తరువాయి
కోరితే ఎలా ఉంటుందన్న విషయంపై నేతలిద్దరూ చర్చించారు. కోర్టు అనుమతిస్తే కేంద్రంపై మరోమారు ఒత్తిడి కార్యాచరణ చేపట్టవచ్చని భావిస్తున్నారు. అలా కాకుండా స్థానిక ఎన్నికల్లో పార్టీ పరంగా 42% రిజర్వేషన్ అమలు చేస్తున్నట్లుగా ప్రకటించి, ఎన్నికలకు వెళ్లడంపైనా చర్చించారు. పీఏసీ సమావేశం తర్వాతే స్థానిక ఎన్నికల నిర్వహణపై స్పష్టత రానుంది. పార్టీ పరంగా బీసీలకు 42% రిజర్వేషన్ ప్రకటించి, ముందుకు వెళ్లాలని పీఏసీలో నిర్ణయం తీసుకుంటే.. సెప్టెంబరు 10 తర్వాత స్థానిక ఎన్నికలు ఉండొచ్చని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ లోపు ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించాల్సి ఉంటుంది.

**వారంలో నామినేటెడ్ పదవుల భర్తీ?**
పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలని సీఎం రేవంత్, మహేశ్‌గౌడ్ నిర్ణయించినట్లు తెలిసింది. జిల్లా, లోక్‌సభ నియోజకవర్గ స్థాయి పరిశీలకులు.. నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించి నియోజకవర్గానికి రెండు పేర్లతో ఇచ్చిన ప్రతిపాదనలు సీఎం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. స్థానిక ఎన్నికలకు ముందే ఈ పోస్టులను భర్తీ చేసి, కార్యకర్తల్లో కదలిక తీసుకురావాలన్న ఆలోచనలో రేవంత్‌రెడ్డి ఉన్నారు.

**జూబ్లీహిల్స్ అభ్యర్థిపై మరో సర్వే!**
గెలుపే ప్రాతిపదికగా, సర్వేల ఆధారంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని నిర్ణయించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో కీలకమైన ఈ ఉప ఎన్నికలో అభ్యర్థిపై ఎలాంటి ఒత్తిడికీ తావు లేకుండా.. సర్వేల ఆధారంగానే నిర్ణయానికి రావాలని అనుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీల వారీగా జరిగిన సర్వేలను పరిశీలించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పోటీ కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మధ్యే ఉంటుందని భావిస్తున్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిత్వం కోసం ప్రస్తుతం టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అజారుద్దీన్, పార్టీ నేత నవీన్ యాదవ్, రెహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డిలు ప్రధానంగా పోటీ పడుతున్నారు. వీరి అభ్యర్థిత్వాలపై పార్టీసర్వే జరుగుతోంది. ఇదిలా ఉండగా.. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను మంత్రిత్వ శాఖల వారీగా సమీక్షించారు. జనహిత పాదయాత్రల ద్వారా వీటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నేతలిద్దరూ నిర్ణయించారు. ఈ నెల 23 నుంచి పాదయాత్రను పునఃప్రారంభిస్తున్నామని, యాత్రలో ఒక రోజు పాల్గొనాలని సీఎం రేవంత్‌ను మహేశ్‌గౌడ్ కోరారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించారు.


## ప్రజల గుండెల్లో నిలిచిపోవాలి

హైదరాబాద్/కొత్తగూడెం
'ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా పనులు చేయాలి. మానవీయ కోణంతో ప్రతి పనిని, బాధ్యతను ప్రభావవంతంగా నిర్వర్తించాలి. సవాళ్లను స్వీకరిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలి' అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. సోమవారం ప్రజాభవన్‌లో రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ఉపకార వేతనాల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ పథకాన్ని సింగరేణి కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. కార్యక్రమంలో భట్టి మాట్లాడుతూ.. దేశ అత్యున్నత సర్వీసులైన యూపీఎస్సీకి సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎంతో కొంత సహాయం చేయాలని రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని తెచ్చామని చెప్పారు. మెయిన్స్‌కు ఎంపికైన వారికి రూ.లక్ష, మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూలకు హాజరుకానున్న అభ్యర్థులకు మరో రూ.లక్ష ఉపకార వేతనం ఇస్తున్నామన్నారు. తొలివిడతలో ఈ పథకాన్ని తెచ్చిన ఏడాదిలో 148 మంది ఎంపికైతే.. వారికి ఉపకార వేతనం ఇవ్వగా.. వారిలో 10 మంది సివిల్స్‌కు ఎంపికయ్యారని గుర్తు చేశారు. ప్రస్తుతం 178 మందికి ఉపకార వేతనం ఇస్తున్నామని, ఈ దఫా యూపీఎస్సీకి ఎంపికయ్యే వారి సంఖ్య గణనీయంగా పెరగాలని కోరుకుంటున్నామన్నారు. ఎంపికైన వారు ఏ రాష్ట్రంలో, ఏ హోదాలో ఉన్నా.. రాష్ట్రానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. దేశంలో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థుల ఎంపిక జరగాలని ఆకాంక్షించారు. 'ఎందరో ఐఏఎసలు పనిచేస్తున్నా.. కొందరు మాత్రమే చిరస్థాయిగా ప్రజల్లో గుండెల్లో నిలిచిపోతారు. వారిలో ఎస్ఆర్ శంకరన్, పార్థసార?థి, మాధవరావు లాంటి వారినే ఆదర్శంగా తీసుకుంటున్నాం. లక్ష్యాలు ఎంత గొప్పగా ఉన్నా.. అమలు చేయాలనే తపన ఉండాలి. ఎస్ఆర్ శంకరన్ ఎన్నో శాఖల్లో పనిచేసినా ఆయనకు పేరు ప్రతిష్ఠలు తెచ్చింది సంక్షేమశాఖనే..' అని చెప్పారు. .

**నా ఢిల్లీ ఫ్లాట్‌లో 6 బెడ్రూంలు అభ్యర్థులకే: కోమటిరెడ్డి**
'నాకు ఢిల్లీలో ఏడు బెడ్రూంల ఫ్లాట్ ఉంటే.. అందులో ఆరింటిని సివిల్స్ శిక్షణ, ఇంటర్వ్యూలకు వ చ్చే వారికి ఇచ్చి నిరంతరం టీ, టిఫిన్‌లు అందించే ఏర్పాట్లు కూడా చేశాను' అని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. 35 ఏళ్లపాటు సర్వీసులో ఉండాల్సిన వారు సమాజానికి మెరుగైన సేవలందించాలన్నారు. సింగరేణి చరిత్రలో ఉపకారవేతనాలిచ్చే కార్యక్రమాలు ఎప్పుడూ జరగలేదని చెప్పారు. 'రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. 65 కేంద్రాల్లో మైక్రోసాఫ్ట్ ద్వారా శిక్షణ ఇస్తున్నాం. ఉద్యోగాల కోసం వచ్చే వేలాది మందికి అపాయింట్‌మెంట్ ఇప్పిస్తున్నా చాలామంది ఇంటర్వ్యూల్లో రాణించలేకపోతున్నారు' అని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్రంలో రూ.20 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉన్నా విద్యా రంగానికి 22 శాతం బడ్జెట్‌ను కేటాయించామని వెల్లడించారు. సివిల్స్ కోచింగ్ తీసుకునే అభ్యర్థులకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపారు. తెలంగాణ అభ్యర్థులు దేశ అత్యున్నత స్థాయికి చేరుకోవడానికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా తొలి ఏడాది ఉపకార వేతనాలు అందుకొని.. యూపీఎస్సీకి ఎంపికైన 10 మంది అభ్యర్థులకు జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. ఆ తర్వాత తాజా మెయిన్స్‌కు అర్హత సాధించిన 178 మందికి రూ.లక్ష చొప్పున ఉపకార వేతనాల చెక్కులను అందజేశారు.

## వేతనాల తగ్గింపుపై మార్షల్స్ సామూహిక రాజీనామా

హైదరాబాద్



జీతాల తగ్గింపునకు నిరసనగా హైడ్రాలో అవుట్ సోర్సింగ్ విధానంలో మార్షల్స్‌గా విధుల నిర్వహిస్తోన్న మాజీ ఆర్మీ, సీఐఎస్ఎఫ్ ఉద్యోగులు సోమవారం సామూహికంగా రాజీనామా చేశారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు పీవీ మార్గ్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కార్యాలయం నుంచి బుద్ధభవన్ వద్ద గల హైడ్రా కార్యాలయం వరకు ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా వచ్చి హైడ్రా కమిషనర్‌కు తమ రాజీనామాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం తమ జీతాన్ని రూ. 29,250 నుంచి రూ.22750కు తగ్గించడం అన్యాయమని అన్నారు. కాగా, ఈ విషయంపై రంగనాథ్ వెంటనే స్పందించారు. మార్షల్స్‌ను పిలిపించి మాట్లాడారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇంతకుముందులానే వేతనాలు ఇస్తామని వారికి హామీ ఇచ్చారు. దీంతో వెంటనే మార్షల్స్ విధులకు హాజరయ్యారు. ఇదిలా ఉంటే మార్షల్స్‌కు రూ.23 వేలు హైడ్రా నుంచి మిగతా రూ.6 వేలు జీహెచ్ఎంసీ నుంచి చెల్లించే అవకాశముందని సమాచారం. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్టు తెలిసింది.

# ఇక కొత్త ఆదాయ పన్ను చట్టం

న్యూఢిల్లీ

ఆదాయ పన్ను (ఐటీ) చట్టం మరింత సులభతరంకానుంది. ఇందుకోసం ఆదాయ పన్ను బిల్లు, 2025 పేరుతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బిల్లును లోక్‌సభ సోమవారం మూజువాణి ఓటుతో ఆమోదించింది. పన్ను చెల్లింపుదారుల ందరికీ సులభంగా అర్థమయ్యేలా ఈ బిల్లును రూపొందించినట్టు ప్రభుత్వం వెల్లడించింది. రాజ్యసభ ఆమోదం తర్వాత రాష్ట్రపతి ఆమోద ముద్ర వేస్తే వచ్చే ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ బిల్లు 'ఆదాయ పన్ను చట్టం, 2025' పేరుతో అమల్లోకిరానుంది. ఈ బిల్లులోని ప్రధానాంశాలు ఏమిటంటే..

**రిఫండ్స్‌పై ఊరట..**

కొత్త ఐటీ చట్టంలో ఆలస్యంగా ఐటీ రిటర్న్‌లు దాఖలు చేసే వారికి రిఫండ్స్ రద్దు చేస్తారనే ప్రచారం జరిగింది. అయితే అలాంటిదేమీ లేకుండా ఆలస్యంగా రిటర్న్‌లు ఫైల్ చేసే వారికీ రిఫండ్స్‌ను అనుమతించబోతున్నారు. అనారోగ్యం, సాంకేతిక సమస్యలతో సకాలంలో ఐటీ రిటర్న్‌లు ఫైల్ చేయలేని వారికి ఇది పెద్ద ఊరట కానుంది. ఇక టీడీఎస్ చెల్లింపుదారులకూ కొత్త ఐటీ



చట్టం ఊరట కల్పించనుంది. ఈ వివరాలు ఆలస్యంగా ఫైల్ చేసినా జరిమానాలు ఉండవు. అలాగే టీడీఎస్ చెల్లింపు భారం లేని పన్ను చెల్లింపుదారులు ముందుగానే 'నిల్ టీడీఎస్' సర్టిఫికెట్ పొందేందుకూ అవకాశం లభించనుంది.

**కమ్యూటెడ్ పెన్షన్‌పై..**

ప్రస్తుతం ఉద్యోగులకు కమ్యూటెడ్ పెన్షన్‌పై పన్ను మినహాయింపు సదుపాయం ఉంది. ఇప్పుడు ఈ ప్రయోజనాన్ని ఉద్యోగేతరులకూ విస్తరించబోతున్నారు. ఎల్ఐసీ పెన్షన్ ఫండ్ వంటి ప్రత్యేక ఫండ్స్ నుంచి ఒకేసారి ఏక మొత్తంలో పెన్షన్ అందుకునే వారికీ ఈ ప్రయోజనం లభిస్తుంది.

**ప్రాపర్టీ ట్యాక్స్‌పై స్పష్టత**

గృహ ఆస్తుల ఆదాయం పన్ను మదింపుపైనా కొత్త చట్టంలో ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. మునిసిపల్ ట్యాక్స్‌లు పోగా వచ్చే వార్షిక ఆదాయం నుంచి 30 శాతాన్ని స్టాండర్డ్ డిడక్షన్‌గా అనుమతిస్తారు. ఇల్లు కొనేందుకు, నిర్మించేందుకు లేదా మరమ్మతు చేయించేందుకు చేసిన అప్పులపై చెల్లించే వడ్డీకి కూడా గృహ యజమానులు ఈ ఆదాయం నుంచి డిడక్షన్ పొందవచ్చు. గృహాస్తి మొత్తాన్ని లేదా కొంత భాగాన్ని మాత్రమే అద్దెకు ఇస్తే.. సముచిత లేదా వాస్తవ అద్దె ఆదాయం.. ఈ రెండింటిలో ఏది ఎక్కువైతే దాన్ని మాత్రమే గృహాస్తి ఆదాయంగా పరిగణిస్తారు. కాగా, కొత్త చట్టంలో ప్రస్తుత ఆదాయ శ్లాబులు యథాతథంగా ఉండనున్నాయి.

# పదిలో ముగ్గురే గ్రాడ్యుయేట్లు!

పదిలో ముగ్గురే.. అవును మీరు చదువుతున్నది నిజమే. దేశంలో పది మంది యువతలో ముగ్గురు మాత్రమే డిగ్రీ, ఆపై వరకు చదువుకున్నారు. మిగిలిన వారంతా ఇంటర్/డిప్లొమాకే పరిమితమవుతున్నారు. దేశంలో 15%–%29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత సుమారు 42 కోట్ల మంది ఉన్నారు. మొత్తం జనాభాలో వీరి వాటా దాదాపు 29%. వీరిలో సుమారు కోటికిపైగా నిరక్షరాస్యులు ఉన్నారు. ఒక వ్యక్తి ఆలోచనలను తీర్చిదిద్దడంలో సహాయపడే కీలక అంశాల్లో విద్య ఒకటి. ముఖ్యంగా యువత.. దేశంలో ఉత్పాదక శక్తులుగా, విలువైన మానవ వనరులుగా, వినూత్న పౌరులుగా మారడానికి వీలు కల్పించే ఆయుధం కూడా అదే. అలాంటి విద్య.. ప్రత్యేకించి ఉన్నత విద్య మనదేశంలో ఇప్పటికీ గ్రామీణులకు అందని ద్రాక్షలానే ఉంది. అక్షరాస్యత స్థాయిలు స్థిరంగా పెరుగుతున్నప్పటికీ దేశవ్యాప్తంగా సమాజంలోని అన్ని వర్గాలకు అందుబాటులో ఉన్న విద్య నాణ్యత ఇప్పటికీ ఆశించిన స్థాయిలో లేదని 'పీపుల్ రీసెర్చ్ ఆన్ ఇండియాస్ కంజ్యూమర్ ఎకానమీ' (పీఆర్ఐసీఈ) విడుదల చేసిన 'నావిగేటింగ్ ది యూత్ ఫ్రాంటియర్' అనే పరిశోధనా పత్రం వెల్లడించింది. ఈ విషయంలో పట్టణాలకు, పల్లెలకు మధ్య అసమానత స్పష్టంగా కనిపిస్తోందని తెలిపింది.

**ఉన్నత చదువులు పట్టణాలకే..**

దేశవ్యాప్తంగా 2024%–%25 నాటికి మొత్తం యువతలో 24% మంది.. అంటే సుమారు 9.9 కోట్ల మంది డిగ్రీ పూర్తి చేశారు. వీరిలో గ్రామీణ ప్రాంతాల వారి వాటా 52 శాతం. పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టా దాదాపు 3 కోట్ల మంది అందుకున్నారు. వీరిలో 66 శాతం పట్టణవాసులే కావడం గమనార్హం. ఇతర ఉన్నత చదువులు చదివిన 20 లక్షల మంది యువతలో పట్టణ ప్రాంతాలవారు ఏకంగా 85 శాతం ఉన్నారు. అంటే ఉన్నత చదువులు పట్టణాలకే పరిమితం అవుతున్నట్టు స్పష్టం అవుతోంది. మొత్తం యువతలో ప్రాథమిక విద్య అభ్యసించిన వారు 7.3 కోట్లు (17%), మెట్రిక్ 7.6 కోట్లు (18%), ఇంటర్ 9.3 కోట్లు (22%),



టెక్నికల్/డిప్లొమా చేసినవారు 3.6 కోట్లు (9%) ఉన్నారు. యూత్‌లో 3% అంటే 1.3 కోట్ల మంది నిరక్షరాస్యులుగా మిగిలిపోయారు. ప్రాంతాలవారీగా చూస్తే డిగ్రీ, ఆపై చదువులు చదివిన వారు దక్షిణాది రాష్ట్రాల్లో అధికంగా ఉన్నారు.

# కదం తొక్కిన విపక్షం

న్యూఢిల్లీ

ఎన్నికల కమిషన్ తీరును నిరసిస్తూ ఢిల్లీలో ప్రతిపక్ష పార్టీల ఎంపీలు కదం తొక్కారు. బిహార్‌లో ఓటర్ల జాబితా విస్తృత సవరణ పేరుతో భారీగా ఓట్లను తొలగిస్తున్నారని, దేశవ్యాప్తంగా ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపిస్తూ.. సోమవారం నిరసన చేపట్టారు. పార్లమెంట్ భవనం నుంచి ఈసీ కార్యాలయం దాకా ఎంపీలు ప్రదర్శన చేపట్టగా.. వారిని ఢిల్లీ పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకొని నిర్బంధించారు. ఈ క్రమంలో పోలీసులు, ఎంపీల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కొందరు నేతలు బారికేడ్లు ఎక్కి ముందుకెళ్లే యత్నం చేయడం, పోలీసులు వారిని అదుపులోకి తీసుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. ఇద్దరు మహిళా ఎంపీలు కళ్లుతిరిగి పడిపోయారు. ఎంపీల శాంతియుత నిరసనను అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని పలువురు నేతలు మండిపడ్డారు. సోమవారం ఉదయం పార్లమెంట్ సమావేశం కాగానే.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను రద్దు చేయాలి.. ఓట్ల చోరీని నిలిపివేయాలి అని నినాదాలు చేస్తూ ప్రతిపక్ష సభ్యులు ఉభయ సభలను స్తంభింపజేశారు. దీంతో సభలు వాయిదా పడ్డాయి. అనంతరం ఉభయ సభలకు చెందిన దాదాపు 300 మంది ఇండియా కూటమి ఎంపీలు అక్కడి నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయానికి ప్రదర్శనగా బయలుదేరారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, ఎంపీ ప్రియాంకగాంధీ, సమాజ్‌వాది పార్టీ నేత అఖిలేశ్, ఎన్సీపీ–ఎస్పీ నేత శరద్‌పవార్, శివసేన నేతలు సంజయ్ రౌత్, ప్రియాంక చతుర్వేది, డీఎంకే నేత టీఆర్ బాలు, తృణమూల్ నేత డెరెక్ ఒబ్రెయిన్ సహా ఆర్జేడీ, లెఫ్ట్, ఆప్ నేతలు సైతం ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వంతో ఎన్నికల కమిషన్ కుమ్మక్కై బీజేపీని గెలిపిస్తోందని ఆరోపించారు. పార్లమెంట్ మకర ద్వారం నుంచి బయలుదేరి ప్రదర్శనగా వెళుతుండగా.. పోలీసులు అడుగడుగునా బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని అడ్డుకున్నారు.





**బారికేడ్లు ఎక్కి నినాదాలు..**

సమాజ్‌వాది పార్టీ నేత అఖిలేశ్ యాదవ్, కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, మహిళా ఎంపీలు మహువా మొయిత్రా, సంజనా జాదవ్, జ్యోతిమణి, ఎన్సీపీ నేత సుప్రియా సూలే.. బారికేడ్ల పైకెక్కి ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ.. నిరసన జరిగినంతసేపు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చివరకు రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంకగాంధీ వాద్రా, అఖిలేశ్ యాదవ్, సంజయ్ రౌత్, ప్రియాంక చతుర్వేది సహా పలువురిని పోలీసులు బస్సుల్లోకి ఎక్కించి పార్లమెంట్ వీధిలో ఉన్న పోలీసస్టేషన్‌కు తరలించారు. ఆ తరువాత కొద్దిసేపటికి విడుదల చేశారు. కాగా, 30 మంది ఎంపీలను కలుసుకునేందుకు మాత్రమే ఎన్నికల కమిషన్ అనుమతి ఇచ్చిందని, కానీ.. 200 మందికి పైగా నేతలు ర్యాలీలో పాల్గొన్నారని డిప్యూటీ పోలీస్ కమిషనర్ దేవేశ్‌కుమార్ మహా తెలిపారు. శాంతిభద్రతలను పరిరక్షించేందుకు వారిని నిలువరించి నిర్బంధించాల్సి వచ్చిందన్నారు. బారికేడ్లు దాటి ముందుకెళ్లే ప్రయత్నంలో పోలీసులతో ఘర్షణ పడిన తృణమూల్ ఎంపీలు మహువా మొయిత్రా, మిథాలీ బాగ్ స్పృహ తప్పి పడిపోయారు. వారికి రాహుల్‌గాంధీ సాయం అందించడంతో మహువా తేరుకున్నారు. మిథాలీ తేరుకోకపోవడంతో ఆమెను లోహియా ఆస్పత్రికి తరలించారు.

**రాజకీయ యుద్ధం కాదు..**

తమది రాజకీయ పోరు కాదని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు చేస్తున్న యుద్ధమని రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో ఓట్లను కొల్లగొట్టి బీజేపీకి అనుకూలంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తున్న తీరుపై తాము పోరాడుతున్నామని చెప్పారు. ఎన్నికల కమిషన్‌తో తాము మాట్లాడలేకపోతున్నామనేది వాస్తవమని, తమకు స్వచ్ఛమైన, నిజమైన ఓటర్ల జాబితా కావాలని డిమాండ్ చేశారు. ఒకే వ్యక్తికి ఒకే ఓటు ఉండాలన్న దానిపై తాము పోరాడుతున్నామని, వాస్తవాలను దేశ ప్రజలకు తెలియజేశామని పేర్కొన్నారు. కాగా, ఓట్ల చోరీపై తాము శాంతియుతంగా ప్రదర్శన చేస్తుంటే ప్రభుత్వం ఎందుకు భయపడుతోందో తెలియడం లేదని ఖర్గే అన్నారు. మరోవైపు రాహుల్‌గాంధీ లేవనెత్తిన ప్రశ్నలకు ఎన్నికల కమిషన్ జవాబు ఇవ్వకుండా.. ప్రమాణం చేయడాలనడం విడ్డూరమని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ వ్యాఖ్యానించారు. పోలీసులతో నిర్బంధించడం ద్వారా ప్రతిపక్షాల గొంతు నొక్కలేరని అఖిలేశ్ యాదవ్ అన్నారు.

## నేడే పార్లమెంట్ నిరవధిక వాయిదా

న్యూఢిల్లీ

పార్లమెంటు ఉభయ సభలను మంగళవారం నిరవధికంగా వాయిదా వేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. వర్షాకాల సమావేశాలను ఈ నెల 21 వరకు కొనసాగించాలని కేంద్రం ముందుగా నిర్ణయించినా.. వారం రోజుల ముందే వాయిదా వేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. బిహార్‌లో ఓటర్ల జాబితా విస్తృత సవరణ (ఎస్ఐఆర్), దేశవ్యాప్తంగా ఓట్ల చోరీపై ప్రతిపక్షాల నిరసన ఉధృతం కావడం, గత మూడు వారాలుగా ఉభయ సభలు స్తంభించిపోవడంతో ఆత్మరక్షణలో పడిన కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. సోమవారం ఉభయ సభల్లో ప్రతిపక్ష సభ్యులు గందరగోళం సృష్టించి ఎన్నికల కమిషన్ కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్లడంతో.. కీలకమైన బిల్లులను ఎన్డీయే భాగస్వామ్య పార్టీల మద్దతుతో ఆమోదించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అత్యంత కీలకమైన జాతీయ క్రీడా పాలనా బిల్లు, జాతీయ యాంటీ డోపింగ్ (సవరణ) బిల్లు, ఆదాయ పన్ను బిల్లు వంటి వాటిని లోక్‌సభ ఆమోదించింది. మరోవైపు రాజ్యసభలో మర్చంట్ షిప్పింగ్ బిల్లు, గోవాలో అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్టీ ప్రాతినిధ్యాన్ని సవరించే బిల్లును ఆమోదించారు. కాగా, సమైక్య పింఛన్ పథకం చందాదారులకు పన్ను మినహాయింపులు కల్పిస్తూ పన్ను చట్టాలను, ముఖ్యంగా ఆదాయ పన్ను బిల్లును సవరిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో బిల్లును ప్రవేశ పెట్టారు. దీనిపై కొంతసేపు చర్చ జరిగిన అనంతరం సభను వాయిదా వేశారు. ఇక జాతీయ క్రీడాపాలనా బిల్లు, యాంటీ డోపింగ్ సవరణ బిల్లును మధ్యాహ్నం 2గంటల తర్వాత వరుసగా ఈ బిల్లులను ప్రవేశపెడుతూ.. ఒకదాని తర్వాత మరొకటి ఆమోదిస్తూ వచ్చారు. సాయంత్రం 4గంటల ప్రాంతంలో ఆదాయపన్ను బిల్లు, పన్ను చట్టాల సవరణ బిల్లును ఆమోదించగానే సభను మంగళవారానికి వాయిదా వేశారు

## సైబర్ మోసాలపై కేంద్రం నజర్



న్యూఢిల్లీ

ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు.. సైబర్ మోసాల కట్టడిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ తెలిపారు. సైబర్ కేటుగాళ్లల నేరాలకు ఉపయోగించే సిమ్‌కార్డులను తక్షణమే బ్లాక్ చేసే అధికారాలను జిల్లా స్థాయిలో ఎస్పీలకు దఖలుపరచాలని నిర్ణయించినట్లు వివరించారు. కేటుగాళ్ల లొకేషన్లు, బ్యాంకింగ్, టెలికాం సోర్సుల వివరాలను దేశంలోని అన్ని పోలీసస్టేషన్లకు అందజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సోమవారం ఆయన ఢిల్లీలోని తన కార్యాలయంలో 14సీ (భారత సైబర్ నేరాల సమన్వయ కేంద్రం) ఆధ్వర్యంలో అమల్లోకి తీసుకొచ్చిన సమన్వయ్ ప్లాట్‌ఫాం, సైబర్ కమాండో ప్రోగ్రామ్‌పై హోంశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ రాష్ట్రాల పోలీసు విభాగాల మ?ధ్య సమన్వయానికి 'సమన్వయ్ ప్లాట్‌ఫాం' దోహదపడుతుందని అధికారులు బండి సంజయ్‌కి వివరించారు. దీనిపై సంజయ్ మాట్లాడుతూ.. గ్రామగ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇందుకోసం తెలంగాణ ను పైలట్‌ప్రాజెక్టుగా తీసుకున్నట్లు చెప్పారు. త్వరలో తెలంగాణలో ఒక రోజంతా సెమెనార్‌ను ఏర్పాటు చేస్తామన్నా రు. సైబర్ నేరాలపై అవగాహన ఉన్న హోంగార్డు మొద లు, ఎస్పీస్థాయి అధికారితో కలిపి.. ఒక్కో జిల్లా నుంచి 10 మందిని ఎంపిక చేసి, వారికి అవగాహన కల్పిస్తామన్నారు. వీరంతా టీచర్లు, న్యాయవాదులు, ఇంజనీర్లు, డాక్టర్లు, జర్నలిస్టులు, ప్రొఫెసర్లు.. ఇలా వివిధ రంగాల వారి కోసం సెమినార్లను ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈ బృందాలు గ్రామ స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పిస్తాయన్నారు.

## ఎస్పీజీలో తొలి మహిళా ఆఫీసర్.. ఎవరీ అదాసో కపేసా?

**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత పొందే ఏకైక వ్యక్తి ప్రధాని మోదీ. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ ఆయన్ను అనుక్షణం కంటికిరెప్పలా కాపాడుతుంది. ఇటీవల మోదీ బ్రిటన్ పర్యటనలో భాగంగా ఓ ఫొటో వైరలైంది. ప్రధాని వెనుకాల ఉన్న మహిళా ఎవరనే విషయం ఆసక్తిగా మారింది. ఆమె పేరు అదాసో కపేసా ఎస్‌పీజీలో తొలి మహిళా ఆఫీసర్‌గా ఘనత సాధించారు. ఆమె గురించి కొన్ని విశేషాలివీ..!



మణిపుర్ సేనాపతి జిల్లాలోని కైబీ గ్రామం అదాసో కపేసా స్వస్థలం. సశస్త్ర సీమా బల్ లో చేరిన ఆమె.. ఉత్తరాఖండ్ పిథోడ్‌గఢ్‌లోని 55వ బెటాలియన్‌లో సేవలందించే వారు. ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిణి అయిన ఆమె ఎస్‌పీజీలో డిప్యుటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్నారు. ఇందులోకి ప్రవేశించడం ఆషామాషీ వ్యవహారం కాదు. యుద్ధ మెలకువలు, వ్యూహాత్మక నిఘా, హై సెక్యూరిటీ ప్రొటోకాల్ నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే తీరు అంశాల్లో కచ్చితత్వం కనబర్చిన కపేసా ఇందులో అడుగుపెట్టారు. కఠినమైన ప్రమాణాలతో ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన భద్రతాదళాల్లో ఒకటిగా పేరుపొందిన ఎస్‌పీజీ బృందంలో కపేసా ప్రవేశించడం వ్యూహాత్మకం, చరిత్రాత్మకంగానూ భావిస్తున్నారు. ముఖ్యంగా భద్రతా బలగాల్లో స్త్రీ, పురుష భేదం లేదని నిరూపించే ప్రయత్నం చేశారు. 1985లో ఎస్‌పీజీ ఏర్పాటైనప్పటి నుంచి ఓ మహిళా అధికారిణి ఇందులో విధులు నిర్వర్తించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ప్రధాని బ్రిటన్ పర్యటనలో కపేసా విధుల్లో ఉండటంతో ఆమెపై సోషల్ మీడియాలో ప్రశంసలు కురిశాయి. ఆమె సరికొత్త ఘనత సాధించారని, శక్తికి ప్రతిరూపంగా, ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారంటూ నెటిజన్లు స్పందించారు.

## 2024-25 ఆర్థిక సంవత్సరంలో.. 2.17 లక్షల నకిలీ కరెన్సీ నోట్లు గుర్తింపు

**న్యూఢిల్లీ:** 2024–25 ఆర్థిక సంవత్సరంలో వివిధ డినామినేషన్లకు చెందిన 2.17 లక్షలకు పైగా నకిలీ కరెన్సీ నోట్లను గుర్తించారు. ఇందులో 1.17 లక్షలకుపైగా కొత్త రూ.500 నకిలీ నోట్లు ఉన్నాయి. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లోక్‌సభకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో 2.23 లక్షలకుపైగా నకిలీ నోట్లను గుర్తించినట్లు తెలిపారు. అయితే 2024–25 ఆర్థిక సంవత్సరంలో వివిధ డినామినేషన్లకు చెందిన 2.17 లక్షలకు పైగా నకిలీ నోట్లు బయటపడినట్లు చెప్పారు. ఇందులో అత్యధికంగా కొత్త రూ.500కు చెందిన 1,17,722 నకిలీ నోట్లు ఉన్నాయని అన్నారు.

# మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే ప్రజలతో నేరుగా ముఖాముఖి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఆలేరును ఫస్ట్ ప్లేస్ లో నిలుపుతాం బీర్ల

మొదటి విడత ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

బ్రహ్మరథం పట్టిన మండల కేంద్రం ప్రజలు

నిర్మాణంలో ఉన్న ప్రతి ఇందిరమ్మ ఇంటి వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే బీర్ల

ఎమ్మెల్యేకు రాఖీ కట్టి - నువ్వు మా పెద్దన్న అంటూ మహిళల ఆత్మీయ పలకరింపు





**గుండాల, ఆగష్టు 11( ప్రభాత సూర్య ):** ప్రజా సమస్యలు తీర్చేందుకు ప్రజలతో మార్నింగ్ వాక్ నిర్వహించారు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోమవారం గుండాల మండలంలో పలు వార్డులలో ప్రజలతో మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకొని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించాలని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించారు పనులు పురోగతి ఏ విధంగా ఉందో లబ్ధిదారులతో మాట్లాడారు త్వరగా ఇల్లు నిర్మాణం పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. ప్రజా ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబం ఉండకూడదు మొదటి విడత ఉన్న నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులు బిల్లులు పెండింగ్ లేకుండా అప్డేట్ చేయాలని ఆదేశించారు మొదటి విడత పంపిణీ చేసిన ఇందిరమ్మ నిర్మాణం లబ్ధిదారు ఉత్సాహంతో నిర్మించుకుంటున్నారని మరో రెండు నెలల్లో 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయిస్తానని అన్నారు. ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పలువురికి సిమెంటు బస్తాలు ఇస్తానని హామీ ఇచ్చారు గత పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు లేని పేదలను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అధికారంలోకి రాగానే ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు నిర్మించాలని లక్ష్యంతో ఇందిరమ్మ పథకాన్ని తెచ్చిందన్నారు ఇల్లు కట్టుకుంటున్న పేదల కళ్ళల్లో ఎంతో ఆనందం కనిపిస్తుందని ఆనందాన్ని చూస్తుంటే తనకు ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కస్తూరిబా గాంధీ పాఠశాలలో ప్రహరి గోడ నిర్మాణానికి శంకుస్థాపన విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు అనంతరం వాటర్ ప్లాంట్ ని ప్రారంభించారు ఈ సందర్భంగా వాళ్ళ సమస్యలను వినతి పత్రం రూపంలో ఎమ్మెల్యేకు అందజేశారు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు విద్యార్థినిలు మహిళా టీచర్లు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో సిసి రోడ్లు శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, మోత్కూర్ మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, ధ్యాప కృష్ణారెడ్డి, సిసి బ్యాంక్ చైర్మన్ లింగాల బిక్షం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి,డాక్టర్ పోడిశెట్టి వెంకన్న గౌడ్ , కొడపర్తి భాస్కర్, సూదగాని రామచంద్రయ్య గౌడ్, ఎలికట్టి ప్రశాంత్ గౌడ్, పండుగ ఉపేందర్, కొలిపాక శీను, నల్ల శీను, ఐలయ్య, ఎండి షర్ఫుద్దీన్, చిందం ప్రకాష్ ,తాసిల్దారు హరికృష్ణ, ఎంపీడీవో దేవేందర్ రావు, ఎంపీఓ ఎంఎస్ సలీం, ఎంఈఓ అగ్గి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల వంకతో బిల్లును బిజెపి అడ్డుకోవడం సిగ్గుచేటు

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**ప్రభాత సూర్య ప్రతినిధి, (మర్రిగూడ):** బీసీల ఆత్మగౌరవం, రాజకీయ అవకాశాల్లో బీసీలకు న్యాయమైన వాటా కోసం రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పై బీజేపీ మోకాలడ్డుతోందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా, మర్రిగూడ మండలంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడారు... ముస్లింలకు బీసీ రిజర్వేషన్లు కల్పించాల్సి వస్తుందన్న నెపంతో బీజేపీ నేతలు అడ్డుకుంటున్నారని, ఈ బిల్లు అమలుకు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించని పక్షంలో సహకరిస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వ్యాఖ్యానిస్తున్నారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఒకలా, తెలంగాణలో మరోలా ఆలోచిస్తున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీల హక్కులను కాలరాసేలా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతివ్వాలని కోరారు.బీసీ రిజర్వేషన్ బిల్లును అన్ని రాజకీయ పార్టీలు సమర్థించిన బిజెపి ఈ బిల్లును అడ్డుకోవడం బీసీలకు తీవ్రమైన ద్రోహం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని నమ్మే పరిస్థితి లేదన్నారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఈదుల భిక్షం రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు...

# జాతి నిర్మాణానికి యువశక్తి కీలకం



జాతి నిర్మాణం లో యువత పాత్ర చాలా కీలకం అన్నది నిర్వివాదాంశం. సమాజ ప్రగతిలో యువత పాత్ర ప్రాధాన్యాన్ని గుర్తించి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 17 డిసెంబర్ 1999 న ప్రతి ఏటా ఆగస్ట్ 12 వ తేదీన అంతర్జాతీయ యువ జన దినోత్సవాన్ని నిర్వహించాలని తీర్మానించింది. 2000 సంవత్సరం నుంచి ఇది అమలు లోనికి వచ్చి, మొదటి అంతర్జాతీయ యువ దినోత్సవం 2000 ఆగస్టు 12 లో జరిగింది. ఐక్యరాజ్యసమితి యువత కోసం చేపట్టిన ప్రపంచ కార్యాచరణ కార్యక్రమం పట్ల యువతకు అవగాహన కలిగించేందుకు అంతర్జాతీయ యువ దినోత్సవాన్ని ప్రకటించింది. ఈ దినోత్సవమును జరుపుకోవడం వలన యువత దృష్టిని ఆకర్షించడం ద్వారా ప్రయోజనం చేకూరుతుంది. సాంస్కృతిక, చట్టపరమైన సమస్యల ద్వారా అపాయంలో చిక్కుకున్న జనాభాకు ఇటువంటి దినోత్సవాల అవసరం ఉంది. నేటి యువతే రేపటి భవిత అంటారు. యువతకు గల శక్తి అంతులేనిది, అపారమైనది. దేశ ఉన్నతికి, ఔన్నత్యానికి ఈ శక్తిని ఫణంగా పెడితే అన్నీ తిరుగులేని విజయాలే ఉంటాయి. వారి విజయాలు వ్యక్తిగతం మాత్రమే కాదు, సామాజికమైనవి. తద్వారా జాతీయం, అంతర్జాతీయం అయినవి. ఈ శక్తి ఎప్పుడూ అనుకూల పథం లో సాగాల్సి ఉంది. యువ శక్తి దేశానికి ఎంత మేలు చేస్తుందో .. గతి తప్పితే అంతకు రెట్టింపు కీడుచేస్తుంది . నేటి తరానికి బాధ్యతలు గుర్తు చేసేందుకు , యువతకు గల శక్తిని చాటి చెప్పేందుకు గాను గత 22 ఏళ్లుగా అంతర్జాతీయ యువజనోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా యువత సమస్యలను పరిష్కరించేందుకు, యువత దృష్టిని ఆకర్షించేందుకు ప్రభుత్వాలకు ఇది ఒక అవకాశం. యువత సామాజిక స్పృహ కలిగి ఉండాలి. యువత మద్యపానం, దూమపానం, మాదకద్రవ్యాలు వంటి దురలవాట్లకు బానిసలు కాకుండా ఉండాలి . ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి , గ్రామాభివృద్ధికి కృషి చేయాలి , యువత ఉద్యోగ అవకాశాలను వినియోగించు కోవాలి. అంతర్జాతీయ యువ దినోత్సవం గౌరవార్థం కన్సర్ట్స్, వర్క్‌షాప్ లు, సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలను జాతీయ, స్థానిక ప్రభుత్వ అధికారులు, యువజన సంస్థలు పాల్గొని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. 50 శాతం యువత నేడు ఉద్యోగాల కోసం ఆన్ లైన్ ద్వారా అన్వేషించడం చూస్తే ఉద్యోగ వేట తీరుతెన్నులూ మారిపోతున్నాయని తేలుతోంది. అంతేకాదు, రోజూ రవాణా రద్దీలో ఇరుక్కునే కన్నా ఇంటి నుంచి ఆన్‌లైన్‌లో పనిచేయడానికి ఇష్ట పడుతున్నారు. ఐటీ విప్లవం వల్ల కంపెనీలూ దీన్ని నెమ్మదిగా ప్రోత్సహిస్తున్నాయి. పని వేళలను మార్చుకునే సౌలభ్యాన్నీ ఇస్తున్నాయి. భారత్‌లో ఇప్పటికే 43 శాతం ఉద్యోగులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించు కుంటున్నారని ఒక సర్వే తెలిపింది. అదే సమయంలో తమకు ఇష్టమైన ఉద్యోగాలను, వేతనాలను పొందగలమనే నమ్మకం యువతలో ఉండటం లేదనీ స్వయంగా రిజర్వు బ్యాంకు అధ్యయనం తెలిపింది. అందుకే భారత్‌లో సంభవిస్తున్నది- ఉపాధి రహిత అభివృద్ధి అని రాజకీయ పార్టీలు విమర్శిస్తున్నాయి. ఈ పరిస్థితిలో యువత ఉద్యోగాన్వేషణ కన్నా సొంత వ్యాపారాలు పెట్టుకోవడం మేలని భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వారి ఆకాంక్షలకు దన్నుగా వివిధ పథకాలతో ముందుకు వస్తున్నది. వారు ఉద్యోగ వ్యాపారాల్లో రాణించడానికి కావలసిన నైపుణ్యాలను అందించడానికి స్కిల్ ఇండియా కార్యక్రమాన్ని ప్రకటించింది. కానీ, ఈ పథకాలు ఆచరణలో ఆశించిన ఫలితాలను ఇవ్వలేక పోతున్నాయి. నైపుణ్యాలను తాజా పరచుకోవడానికి, కొత్త నైపుణ్యాలను అలవరచు కోవడానికి, ఈ సహస్రాబ్ది యువత కృషి చేయకతప్పదు. అందుకు అవసరమైన వసతులను అమర్చడం తమ బాధ్యత అని ప్రభుత్వం, కార్పొరేట్ రంగం, విద్యా వ్యవస్థలు గుర్తించి కార్యోన్ముఖం కావాలి. రేపటి ప్రపంచంలో రాణించడానికి తగు నైపుణ్యాలను అలవరచు కోవాలి. కాలంతోపాటు తామూ మారుతూ సమయస్ఫూర్తితో అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఉదాహరణకు ఆటోమేషన్, ఏఐ వల్ల ఐటీ రంగంలో ఉద్యోగాలు తగ్గడంతో ఇంజినీరింగ్, సైన్స్ పట్టభద్రులు డిజిటల్ మార్కెటింగ్ వంటి కొత్తదారులు వెతుక్కుంటున్నారు. సిబ్బంది అంతా ఒకే కార్యాలయంలో లేక కారా?నాలో కలిసి పనిచేసే రోజులు పోతున్నాయి. మేనేజర్ ఒకచోట ఉండి, వేర్వేరు ప్రాంతాల్లోని సిబ్బందితో పనిచేయించే రోజులు వచ్చాయి. సామాజిక మాధ్యమాల్లో, స్మార్ట్ ఫోన్లలో మాటామంతీ జరపడంలో ఆరితేరిన నేటి తరం, ఈ తరహా రిమోట్ నిర్వహణలో సులువుగా ఇమిడి పోగలుగుతుంది. ఆశలు, ఆశయాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను గుర్తించి, వాటిని అధిగమించడానికి ఆచరణీయ ప్రణాళికలను చేపట్టడం ప్రభుత్వ విధి. కార్పొరేట్ రంగం కూడా యువ సిబ్బంది ఉద్యోగంలో, జీవితంలో విజేతలుగా ఎదగడానికి తోడ్పడే నిర్వహణ విధానాలను అనుసరించాలి. 21వ శతాబ్దంలో విజయ సాధన అంత తేలిక కాదని యువతరం అనుభవంలో తెలిసి వస్తున్నది. నేడు జీవితంలో రాణించాలంటే ఐఐటీ, ఐఐఎంల వంటి ఉత్కృష్ట విద్యా సంస్థల్లో పట్టభద్రులవక తప్పదనే భావన నెలకొంది. రేపటి కృత్రిమ మేధ యుగంలో భారత్ తరహా బట్టీ చదువులకు స్థానం ఉండదు. అలాంటి చదువులతో చేసే ఆనవాయితీ పనులను మనుషులకన్నా యంత్రాలే అత్యంత సమర్థంగా చేయ గలుగుతాయి. నాలుగో పారిశ్రామిక విప్లవానికి సృజనశీల విద్య చోదకశక్తి కానుంది. ఆ విప్లవంలో అగ్రగాములుగా ఎదగాలంటే అభ్యాస, ఆచరణలను అత్యుత్తమంగా మేళవించాలి. అటువంటి ఉత్తమ గుణ సమ్మేళనం జర్మనీ, ఫిన్లాండ్ వంటి దేశాల విద్యా విధానాల్లో కనిపిస్తున్నది. వాటి నుంచి ఇతర దేశాలు నేర్చుకోవలసింది ఎంతో ఉంది. మొక్కుబడి చదువులు, బట్టీయం చదువులకు మున్ముందు స్థానం ఉండదు. ఈ వాస్తవాన్ని గుర్తెరిగి విద్యార్థులు చొరవ, సృజన శీలతలను ఇనుమడింప జేసుకోవాలి.

## ముంబైలో బోనాల పండుగ సందర్భంగా ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలిపిన

బిజెపి నాయకుడు గూడ నారాయణ గౌడ్...



**ముంబై, ఆగష్టు 11( ప్రభాత సూర్య):** ముంబై తల్లి బోనాల పండుగ సందర్భంగా గూడ నారాయణ గౌడ్ దంపతులు హాజరై బోనం ఎత్తుకొని ఆ తల్లి వారి ఆశీస్సులు తీసుకొని, ప్రత్యేక పూజలు చేసిన గూడ నారాయణ గౌడ్ కుటుంబ సభ్యులు ముంబై మహానగరంలో అందేరి ప్రాంతంలో అమ్మ మాత దుర్గమ్మ తల్లికి బోనాలు ప్రతి సంవత్సరంలగా ఈ సంవత్సరం కూడా అమ్మవారికి బోనాలు తీయడం జరిగినది గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో టెన్త్ రోడ్ కపాస్ వాడి మరియు మహిళలు బోనాలు తీయడం జరిగినది. వర్షాలు పడి పంటలు సమృద్ధిగా ఉండాలని దేశంలో కరువుకటకం లేకుండా కాపాడాలని అమ్మవారిని కోరడం జరిగినది ప్రజలు సుఖసంతోషాలతోని ఎల్లప్పుడూ ఉండాలని ఈ కార్యక్రమంలో మహిళలు పురుషులు పిల్లలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో గూడ నారాయణ గౌడ్, అంతటి సాయి,గూడ దేవేందర్, కీసరి అంజయ్య, పల్స%శీ% వినయ్, అంతటి శివ, ఖమ్మం పాటి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసమే మన విజయానికి

-మూలం

స్వామి బోధమయానంద



**ఆలేరు, ఆగష్టు 11( ప్రభాత సూర్య):** మన ఆత్మవిశ్వాసమే మన విజయానికి మూలమని హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షులు పూజ్య స్వామి బోధమయానందజీ మహరాజ్ అన్నారు. సోమవారం ఉదయం ఆలేరు శ్రీ రామకృష్ణ విద్యాలయంలో "స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విగ్రహావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వివేకానంద ఎన్నో కష్టాలను అధిగమించి అమెరికా వెళ్లి అక్కడ విశ్వమత మహా సమ్మేళనంలో పాల్గొని తన అమూల్యమైన సందేశాన్నిచ్చి ప్రపంచం తన పాదాల చెంత మోకరిల్లే విధంగా చేసాడని ఆయన అన్నారు. విద్యార్థులు వివేకానంద స్ఫూర్తితో జీవితాన్ని మలుచుకుని ఉత్తమ విద్యార్థులుగా, ఉత్తమ పౌరులుగా ఎదగాలని స్వామీజీ ఆకాంక్షించారు. దేశభక్తి కలిగి జీవించాలని ఉద్బోధించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను వివేకానంద చూపిన మార్గంలో నడిపించాలని సూచించారు. తాను జీవించిన అతి కొద్ది కాలంలోనే వేయి సంవత్సరాల వరకు చైతన్యాన్ని నింపేలా జ్ఞానాన్ని అందించారని తెలిపారు. మహాత్మాగాంధీ లాంటి దేశభక్తులు సైతం వివేకానంద స్ఫూర్తిని పొందారని చెప్పారు. విద్యాలయంలో ఆవిష్కరించబడిన ఆయన విగ్రహాన్ని ప్రతిరోజు దర్శించుకొని విద్యార్థులు మంచి ఫలితాలను సాధించవచ్చని అన్నారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రాంత స్వావలంబి భారత్ అభియాన్ కన్వీనర్ జి. రమేశ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. పాఠశాల ప్రధానాచార్య బండిరాజుల శంకర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, ఎం.కృష్ణమూర్తి, వేముల భవాని, వి.స్వాతి, ఎం. మౌనిక, ఆర్. పద్మలత పూర్వ విద్యార్థులు సుంకరి సృజన్, పత్తి ఆదర్శ్ , డా. పోరెడ్డి రంగయ్య, చింతకింది మురళి, దూడల వెంకటేశ్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో నిశ్చయం మ్యాట్రిమోనీ శాఖ ప్రారంభం




**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** ప్రతిష్టాత్మకమైనటువంటి హైదరాబాద్ కి చెందిన నిశ్చయం గ్రూప్ వారు సోమవారం నాడు ఖమ్మం నగరంలో వైరా రోడ్ లో వారి యొక్క శాఖ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పసుమర్తి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసినటువంటి సభలో ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ విశిష్ట అతిథులుగా ఖమ్మం బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఖమ్మం బిజెపి కంటెస్టెడ్ ఎంపీ వాసుదేవరావు పాలేరు నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ శ్రీ నున్న రవికుమార్ ఖమ్మం నగర కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వరరావు ముదిగొండ మాజీ ఎంపీపీ హరిప్రసాద్ ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి సభలో మ్యాట్రిమోనీ అనేది ప్రతి ఒక్కరికి కావలసిన విషయమని తెలిపారు. అలాగే నిశ్చయం మ్యాట్రిమోనీ వారు అనుసరించే విధివిధానాలు గురించి ప్రశంసలు తెలిపారు. ఖమ్మం నగరంలో ఐఎస్ఓ స్టాండర్డ్ ప్రమాణాలు పాటించే మాట్రిమోనీ ఏర్పాటు చేయటం అనేది సంతోషకరమైన విషయం అని చెప్పి తెలియజేశారు. ఈ సందర్భంగా నిశ్చయం మాట్రిమోనీ సీఈవో విష్ణు ప్రియ ని వక్తలు అభినందించారు.అలాగే అతిథులకి నిశ్చయం యాజమాన్యం ఆత్మీయ సత్కారం నిర్వహించారు.ఖమ్మం జిల్లా బాధ్యులు తాళ్లూరి ప్రవీణ్ కుమార్ వీరపనేని రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి అనుబంధంగా పనిచేస్తున్న ఎన్నికల సంఘం

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా

**భువనగిరి, ఆగష్టు 11( ప్రభాత సూర్య):** రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన స్వతంత్ర సమస్త అన్న విషయాన్ని విస్మరించిన భారత ఎన్నికల సంఘం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి అనుబంధ సముస్థగా పనిచేస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా విమర్శించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బీహార్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సంఘం ఘరానా మోసాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో " నిరసన" కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా నర్సింహా పాల్గొని మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేయాలని ఏ పార్టీకి అనుబంధంగా పని చేయొద్దని అన్నారు. బీహార్లో భారత ఎన్నికల సంఘం చేసిన పని దేనికి సంకేతం అని వారన్నారు. భారతదేశంలో నివసిస్తున్న ప్రజలందరికీ ఓటు ఆయుధమని అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు జులై 27న ఎన్నికల కమిషన్ విడుదల చేసిన పత్రిక ప్రకటనల మేరకు 7.24 కోట్ల ఎన్యుమరేషన్ ఈ నమోదు పత్రాలు సేకరించబడి రిజిస్టర్లో పేర్లు చోటు పొందాయనిన్నారు. 2025 జూన్ 24న ప్రత్యేక సమగ్ర సవరణ ( సర్) ప్రారంభించిన రోజున రాష్ట్ర ఓటర్ల జాబితాలో 7.89 కోట్ల ఓట్లు ఉన్నాయనిన్నారు. ఇప్పుడేమో ఓటర్ల సంఖ్య 7.24 కోట్ల అని చెబుతున్నారని 65.6 లక్షల ఓట్లు ఎట్లా తొలగిస్తారని ప్రశ్నించారు. ఇంత మంది శాశ్వతంగా వలసపోయారని ఎలా నిర్ధారణకు వచ్చారని ఎన్నికల కమిషన్ను ప్రశ్నించారు. ఈ వ్యవహారం చూస్తుంటే ఎన్నికల సంఘం బిజెపికి అనుబంధ సంస్థగా పనిచేస్తూ దేశంలో బిజెపి అన్ని రాష్ట్రాలలో అధికారంలోకి రావడానికి ప్రధాన భూమిక పోషిస్తుందని ఆరన్నారు. బీహార్ రాష్ట్రంలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో 0 ఇంటి నెంబర్లతో 2.92లక్షల ఓటర్లు ఉన్నారనిన్నారు. బిజెపి దేశంలో అధికారంలోకి రావడానికి భారత ఎన్నికల సంఘాన్ని ఒక పావుగా ఉపయోగించుకొని అధికారంలోకి రావడానికి ప్రజలను మోసగిస్తూ అధికారంలోకి వచ్చిందన్నారు. ఇటీవల కాలంలో జరిగిన మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో ఈ తంతే కొనసాగిందని ప్రజలు చర్చించుకుంటున్నారున్నారు. బీహార్ లో జరిగిన ఓటర్ల అవకతవకలపై విచారణ చేపట్టాలని నర్సింహా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, వనం రాజు, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి, కమిటీ సభ్యులు అబ్దులాపురం వెంకటేష్, వల్దాస్ అంజయ్య, నాయకులు లావుడియ రాజు,ఈర్ల రాహుల్, వేముల నాగరాజు, బుగ్గ ఉదయ్, మైసోల్ల నరెందర్, సతీష్, మహేష్,నేహాల్ తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాదు

మునుగోడు గడ్డ రాజన్న అడ్డ
ఖబడ్దార్ చలమల్ల కృష్ణారెడ్డి
రాజగోపాల్ రెడ్డిని విమర్శించే అర్హత లేదు




**సంస్థాన్ నారాయణపూర్,ఆగస్టు 11( ప్రభాత సూర్య):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాదని అతనిపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని చలమల్ల కృష్ణారెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. సోమవారం నారాయణపురం మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం చలమల్ల కృష్ణారెడ్డి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలను చేశారని వెంటనే వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని లేనియెడల నియోజకవర్గంలో తిరగలేరని హెచ్చరించారు. రాజగోపాల్ రెడ్డి గురించి మాట్లాడే ముందు అతని వ్యక్తిత్వం తెలుసుకోవాలని హితవు పలికారు. సొంత నిధులతో నియోజకవర్గాన్ని ఎన్నో రకాలుగా అభివృద్ధి చేస్తూ నిరంతరం నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తూ ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా విద్యాలయాలు, ఆసుపత్రులలో మౌలిక వసతులను కల్పిస్తూ పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేస్తూ వారిని ప్రోత్సహిస్తున్న వ్యక్తి అని అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఊర్లో ప్రజల దాహాన్ని తీర్చడానికి బోర్లు వేసి సమస్యను పరిష్కరించారని గుర్తు చేశారు. పల్లెల్లో మార్నింగ్ వాక్ చేస్తూ గ్రామంలో వివిధ సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరిస్తూ ప్రజల కోసం పాటుపడుతున్న వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గానికి వచ్చిన తర్వాతే మునుగోడు అభివృద్ధి చెందిందని చలమల్ల కృష్ణారెడ్డి కక్షపూరితంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మునుగోడు ప్రజలకు న్యాయం చేయాలని కెసిఆర్ పై యుద్ధం చేయడం కోసమే బిజెపిలోకి వెళ్లారని కాంగ్రెస్ నాయకులు తిరిగి బతిమిలాడితే కాంగ్రెస్ లోకి వచ్చారని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల అప్పుడు మాత్రమే పరిచయమైన కృష్ణారెడ్డి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదని అన్నారు.చలమల్ల కృష్ణారెడ్డి వార్డు మెంబర్,సర్పంచ్ పోటీ చేసి గెలవాలని సూచించారు.చెబుతాం. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కరెంటోత్ శ్రీనివాస్ నాయక్, ఉప్పల లింగస్వామి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, దోనూరి జైపాల్ రెడ్డి రెడ్డి, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, నోముల మాధవరెడ్డి,కరెంటోత్ బిక్షపతి నాయక్, మాజీ వైస్ ఎంపీపీ వెలిజాల రామచంద్రం, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కత్తుల లక్ష్మయ్య, జింకల మారయ్య, వీరమల్ల స్వామి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, గుత్త శేఖర్ రెడ్డి, ఎనుముల శేఖర్ రెడ్డి, చిలుక రాజు రాజు, ఎండి నయీమ్ షరీఫ్, కురుమిద్దె గోపాల్, రత్తిపెల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ షబ్బీర్, ఎర్ర వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, చెరుకుపల్లి భాస్కర్, గునిగంటి రాజు, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, రాజగోపాల్ రెడ్డి అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిటీ కేర్ ఫార్మసీ మెడికల్ షాపును ప్రారంభించిన కార్పొరేటర్ హమీద్ పటేల్....



**కొండాపూర్ ప్రభాత సూర్య :** కొండాపూర్ డివిజన్ గచ్చిబౌలి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ కేర్ ఫార్మసీ మెడికల్ షాపును ముఖ్య అతిధిగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ విచ్చేసి ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా సిటీ కేర్ ఫార్మసీ మెడికల్ షాపు యాజమాన్యం సమీర్ అలీగారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ , సీనియర్ నాయకులు బిక్షపతి, దీపక్, రంగారావు, శ్రీకాంత్, బాలాజీ, రాము, ఫరాన్ తదితరులు పాల్గొన్నారు.

## పానంగి శేషయ్య గోపతోటి నారాయణ చిత్రపటాలకు పూల మాలల తో ఘన నివాళులు

లకుమాల మధుబాబు
మాల మహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షులు



**నల్గొండ ఆగష్టు 11 ప్రభాత సూర్య** మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య ఆదేశాల మేరకు సోమవారం మాలమహానాడు నల్లగొండ జిల్లా కార్యాలయంలోని నల్లగొండ జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు అధ్యక్షతన మాల మృతవీరులైన పానంగి శేషయ్య గోపతోటి నారాయణ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు అర్పించి మాట్లాడారు 1997 ఆగస్టు 11 న మాల మహానాడు అధ్యక్షుడు పివి రావు పిలుపు మేరకు ఉమ్మడి రాష్ట్రంలోని నలుమూలల నుండి జనం హైదరాబాద్ ను ముంచెత్తారు. సికింద్రాబాద్ రాణిఘంజ్, జేమ్స్ స్ట్రీట్, బైబిల్ హౌస్, లోయర్ ట్యాంక్ బండ్, కవడీ గూడ, గాంధీ నగర్, ఇందిరా పార్కు, ఆర్టీసీ క్రాస్ రోడ్, పబ్లిక్ గార్డెన్స్, ప్యారడైస్ సెంటర్, ఖైరతాబాద్, చుట్టుపక్కల ఎటు చూసినా మాలలతో ఇసుక వేస్తే రాలనంతగా జనంతో నిండిపోయినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న పానంగి శేషయ్య, గోపతోటి నారాయణ పోలీసులు జరిపిన లాఠీ ఛార్జ్ లో ప్రాణాలు కోల్పోయినారు మాల జాతి కోసం ప్రాణాలు కోల్పోయిన పానంగి శేషయ్య గోపతోటి నారాయణ ఇరువురి చిత్రపటాలకు మరియు పివి రావు గారి చిత్రపటానికి అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగానివాళు లు అర్పించి జోహార్లు తెలియజేస్తూ వారి యొక్క ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలోని మాలమహానాడు రాష్ట్ర మహిళా కార్యదర్శి పాలపాటి సుమలత, రాష్ట్ర కార్యదర్శి శాలెం రాజు మాల మహానాడు నల్లగొండ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు రాయల మౌనిక సూర్యాపేట జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు బోయిన్ల అరుణ మరియు పెద్దవూర మండల నాయకులు బూరుగు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించినారు.

## ఎన్ఆర్ఐ దాతృత్వం.. నిరుపేద కుటుంబానికి సాయం

-ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం రూ.90వేలు అందజేత
-ఎన్ఆర్ఐ మహేశ్ చొరవపై మిత్రులుఅభినందన



**రామడుగు, ఆగస్టు 11( ప్రభాత సూర్య) :** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం చిప్పకుర్తి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ బాలసాని మహేశ్ దాతృత్వం చాటుకున్నారు. గ్రామానికి చెందిన సిరిపురం అనంతలక్ష్మి, ఆమె కుమారుడు రాజమల్లు నిరుపేదలు. పాత ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఆ ఇల్లు కూడా శిథిలావస్థకు చేరింది. ఇటీవల ప్రభుత్వం ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. కానీ కూలి పని చేసుకుని జీవనం సాగించే వారి వద్ద.. నిర్మాణ పనులు మొదలు పెట్టేందుకు కూడా డబ్బులు లేవు. దీంతో గ్రామానికి చెందిన బాలసాని మహేశ్ దాతృత్వం చాటుకున్నారు. న్యూజిలాండ్‌లో ఉండే మహేశ్.. అనంతలక్ష్మి, రాజమల్లుకు.. ఊరిలోని తన నివాసంలో ఆశ్రయం కల్పించారు. అంతేకాకుండా తనతో పాటు పదో తరగతి చదువుకున్న 2002-2003 బ్యాచ్‌మేట్స్ నుంచి రూ.15వేలు సేకరించి.. తక్షణ అవసరాల కోసం మిత్రుల ద్వారా అనంతలక్ష్మి కుటుంబానికి అందజేశారు. ఆ తర్వాత తన ఎన్ఆర్ఐ మిత్రులు ద్వారా రూ.90వేలు సేకరించి, అనంతలక్ష్మి కుటుంబానికి పంపించారు. అలాగే "మీకోసం మేమున్నాం" అనే మహేశ్ వాట్సాప్ గ్రూప్ మిత్రులు కూడా మహేశ్ దాతృత్వంలో భాగస్వాములు అయ్యారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి... అనంతలక్ష్మి కుటుంబానికి మరింత సాయం అందిస్తే... ఓ పేద కుటుంబానికి ఆసరాగా నిలిచి... ఓ నీడ కల్పించినట్టు అవుతుందని... ఈ సందర్భంగా మహేశ్ తెలిపారు. శిథిలావస్థకు చేరిన ఇంట్లో బిక్కుబిక్కుమంటూ దీనస్థితిలో జీవనం సాగిస్తూ.. మంజూరైన ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు కూడా డబ్బులు లేకపోవంతో.. దిక్కుతోచని అనంతలక్ష్మి కుటుంబానికి ఆసరాగా నిలిచిన మహేశ్‌కు మిత్రులు అభినందనలు తెలిపారు. ఆపన్నహస్తం అందించిన మహేశ్, అతడి స్నేహితులకు అనంతలక్ష్మి, రాజమల్లు కృతజ్ఞతలు తెలిపారు. సాయంగా అందిన డబ్బులతో ఇల్లు నిర్మాణం చేపడుతామని చెప్పారు.

## సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన


శాసనసభ్యులు మేడిపల్లి సత్యం



**చొప్పదండి, ఆగష్టు 11( ప్రభాత సూర్య):** చొప్పదండి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న 1 మెగా వాట్ సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం భూమిపూజ చేశారు. పిఎం కుసుమ్ పథకంలో భాగంగా మంజూరు చేస్తున్న సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణాలకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. చొప్పదండి సహకార సంఘం అభివృద్ధిలో దేశంలోనే అత్యున్నత స్థాయికి చేరుకుందని, సోలార్ పవర్ ప్లాంట్లతో సహకార సంఘాలు ఆర్థికంగా పటిష్ఠం కావడంతో పాటు రానున్న రోజుల్లో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు తగ్గట్లు సరఫరా చేయడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ వెల్మ మల్లారెడ్డి, వైస్ చైర్మన్ ముద్దం మల్లేశం, ప్యాక్స్ డైరెక్టర్లు, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, మార్కెట్ డైరెక్టర్లు, తహసిల్దార్ నవీన్ కుమార్,మున్సిపల్ కమిషనర్ నాగరాజు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక హాస్పిటల్ ను ప్రారంభించిన

వెన్ రెడ్డి రాజు




**చౌటుప్పల్.ఆగస్టు 11. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్డులో అపోలో ఫార్మసీ పక్కన నూతనంగా ప్రియాంక ఆసుపత్రిని మాజీ చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రియాంక ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తూ ప్రజా ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు, సంద గళ్ళ విజయ సతీష్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, టిడిపి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, మాజీ చౌటుప్పల్ గ్రంథాలయం చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల యేసు యాదవ్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## హనుమాన్ యూత్ ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా చింతల గణేష్ గౌడ్ ఎన్నిక



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 11( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లో గల హనుమాన్ యూత్ అసోసియేషన్ (రి. నెం. 712/08) సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా చింతల గణేష్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఉత్సవ కమిటీ గౌరవ సభ్యులుగా సుర్వి శ్రీశైలం,పల్లె సురేష్, వీరమళ్ళ అరుణ్, ఆవుల రాజు, పల్లె ఆనంద్ గౌడ్, మాదగోని లక్ష్మణ్, వీరమళ్ళ మణికంఠ, పందుల లింగస్వామి, గవ్వల సన్నీ లను ఎన్నుకోవడం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాపర్తి ప్రదీప్ గౌడ్, గౌరవ సభ్యులు దూసరి శ్రీశైలం,వీరమళ్ళ వెంకటేష్ గౌడ్ ,బొమ్మని రఘు,సుర్వి వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణతో ఆరోగ్యం

-చౌటుప్పల్ లో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం
-డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎల్ యశోద
-చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి
-మండల వైద్యాధికారి డాక్టర్ కాటంరాజు



**చౌటుప్పల్.ఆగష్టు 11. ప్రభాత సూర్య :** నులిపురుగుల నివారణతో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండవచ్చని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ఎల్ యశోద తెలిపారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో కేజీబీవీ బాలికల పాఠశాల కళాశాల, తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి,మండల వైద్యాధికారి కాటంరాజు లతో కలిసి వారు ప్రారంభించారు. విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను వారి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కాటంరాజు మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని అన్ని అంగన్వాడీలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఏ కారణం చేతనైనా ఈ మాత్రలు వేసుకొని వారు ఈనెల 18న నిర్వహించే మాఫ్ ఆఫ్ కార్యక్రమంలో తప్పనిసరి తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 1 నుంచి 19 సంవత్సరాల లోపు విద్యార్థులకు 91% ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జయంత్, డాక్టర్ నరేష్, డాక్టర్ శివకుమార్, డాక్టర్ సౌజన్య, ఎం ఎల్ హెచ్ పి లు పారిజాత, ప్రణతి, జ్యోతి, అన్నపూర్ణ,రజిత లు, సిహెచ్ఓ మనోహర్, హెచ్ ఓ సత్యనారాయణ, పి హెచ్ ఎన్ శశికళ , హెచ్ ఎస్ ఝాన్సీ, ఆశాలు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కార గ్రహీత దంపతులను ఘనంగా సన్మానించిన చేనేత సంఘం నాయకులు



**(గట్టుప్పల్), ఆగస్టు 11 ప్రభాత సూర్య:** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆగస్టు 7న న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో, 8 కోట్ల విలువైన చేనేత వస్త్రాల తయారీతోపాటు 300 మంది నేత కార్మికులకు ఉపాధి కల్పిస్తూ, చేనేత వస్త్రాల మార్కెటింగ్‌లో విశిష్ట సేవలందించినందుకు పుట్టపాకకు చెందిన చేనేత వ్యాపారులు గజం నర్మద నరేందర్ దంపతులు రాష్ట్రపతి చేతులమీదుగా జాతీయస్థాయి పురస్కారం అందుకున్నారు. సోమవారం వారు హైదరాబాదులోని శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోగానే, పద్మశాలి సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువాలు కప్పి, పూల బొకేలు అందించి, మెమెంటోను అందజేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో చింత వెంకటేష్, చింత సాయిదీప్, జల్లా అంజయ్య, పున్న శీను, కొలను వెంకటేశం, కుకుదాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బీపీ మండల్ జయంతి ఉత్సవ కార్యక్రమంలోఎంబీసీ చైర్మన్ జేరుపాటి జైపాల్

తెలంగాణ రాష్ట్ర బీసీ వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బిపి మండల్ జయంతి వారోత్సవాలు.....

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** .మండల్ కమిషన్ చైర్మన్ బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి ఉత్సవాల సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు సీనియర్ ఎంబీసీ చైర్మన్ జైపాల్ ద్వారా బీపీ మండల్ చిత్రపటానికిఘనంగా నివాళులు అర్పించారు. బిపి మండల్ జయంతి వారో త్సవాలు జరుపుకుంటున్న క్రమంలో ఈరోజు లింగంపల్లి బీసీ కార్యాలయం ఎంబిసి చైర్మన్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జైపాల్ బి పి మండల్ చిత్రపటానికి పూలమాలతో పూలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు. మరియు తెలంగాణ అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ బృందం కూడా పూలదండతో పూలతో సత్కరించి గొప్పగా నివాళులర్పించారు బిపి మండల్ జిందాబాద్ బీపీ మండల్ అమర్హే హై బిపి మండల్ ఆశయాలను సాధిస్తాం బీపీ మండల్ యొక్క 40 సిఫారసులను సరైన మార్గం ప్రకారం పార్లమెంట్ ద్వారా అమలు చేయాలి అని నినాదాలతో జయంతి ఉత్సవాలు జరుపుకుంటూ సంతోషంతో నివాళులర్పించారు. బేరీ రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ముఖ్యంగా బిపి మండల్ గారి 40 సిఫార్సులను వెంటనే అమలు చేయాలని రాజకీయ ఆర్థిక సామాజిక న్యాయం కొరకు రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది పేదరిక నిర్మూలనలో భాగంగా బీసీ లం దరి యొక్క ఓట్లతో అధికారం సాధించాలని భారత సమాజంలో ధనవంతులు నిరుపేదల మధ్య అంతరాళ్లు పెరిగిపోయినందున బీసీలకు ఎస్సీ ఎస్టీ మైనారిటీ అందరికీ పేదరిక నిర్మూలన సమస్యను దూరం చేసుకోవటానికి పోరాటమే ఏకైక మార్గం మరియు అందరు ఏకమై గ్రామస్థాయి నుండి ఢిల్లీ వరకు రాజకీయ అధికారం సాధించుకొని ప్రణాళిక ద్వారా అన్ని సమస్యలు ముఖ్యంగా విద్య ఉద్యోగం ఉపాధి వైద్యం మరియు అన్ని రకాల బీసీలు అభివృద్ధి చెందుటకు పోరాటం చేయాలి ఉద్యమంతో అధికారం సాధించాలి అప్పుడే మన సమస్యలు తీరగలని పేర్కొన్నారు . బిసి ఎంబీసీ చైర్మన్ జైపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడమే కాకుండా బీసీల సంక్షేమానికి పాటుపడుతుందని పేర్కొన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అగ్రవర్ణ ముఖ్యమంత్రి నిర్ణయాలతో అధికారం తీసుకొని బీసీల సంక్షేమం దృష్ట్యా అన్ని విధాల బీసీలకు సాహయం చేస్తున్నారని ఈ మధ్యనే శ్రీహరి కి మంత్రి పదవి కూడా ఇవ్వడం జరిగింది. బీసీలకు ఎలాంటి అన్యాయం జరిగిన మా వద్దకు రండి నేను అన్ని విధాల మీకు సహాయం చేస్తాను నా పరిస్థితి దాటి ఉంటే ముఖ్యమంత్రిని కలిసి చర్చించి బీసీల సమస్యలు తీరుస్తానని జయపాల్ చెప్పడం జరిగింది ముఖ్యంగా ఎన్నికల్లో సర్పంచులు ఎంపిటిసి జెడ్పిటిసిలు ఎక్కువగా గెలవటానికి ఆస్కారం ఉంది కాబట్టి పోటీ చేసి గెలవాలని సూచించడం జరిగింది. ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి ఉంది వార్డు మెంబర్ నుండి ఎంపీ వరకు మనం ఏకమై ఓటువేసుకుంటే మనదే అధికారం అవుతుంది పార్లమెంట్ లోనూ అసెంబ్లీలోను సత్తా చాటాలని గ్రామీణ ప్రాంతం నుండి కార్పొరేషన్ లోను కార్పొరేటర్లను గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు ముఖ్యంగా బీసీలకు జరుగుతున్న అన్యాయం రాజకీయ సామాజిక ఆర్థిక ఫలాలు మనం



పొందటానికి ఉద్యమం చేయక తప్ప దు బీసీలు ఏకమై ఎస్సీ ఎస్టీ మైనారిటీష్లను కలుపుకొని పోరాటం చేసి అధికారం సాధించాలని పిలుపునిచ్చారు ఇందులో భాగంగా బీసీలందరూ సంఘాలు కులాలు అందరూ కలిసి ఉద్యమానికి అందరూ సహకరించి బలోపేతం చేయాలని పేర్కొనడం జరిగింది ఈ సమావేశంలో ఎంబీసీ చైర్మన్ జైపాల్ తో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్. కె. సాయన్న ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి బి కృష్ణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మరియు బీసీ సంక్షేమ సంఘండి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ శ్రీరామ్ సైదులు శేర్లింగంపల్లి మహిళా అధ్యక్షురాలు లలిత రాణి కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు విజయలక్ష్మి ఎంఐజి అధ్యక్షురాలు సంగమ్మ మరియు మహిళలు అభిమానులు అందరు పాల్గొని బిపి మండల్ గారి చిత్రపటానికి దండలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి




**చౌటుప్పల్.ఆగస్టు11. ప్రభాత సూర్య :** ఈనెల 19 నుండి 22 వరకు హైదరాబాద్ లో జరిగే సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో సిపిఐ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాటి నుండి నేటి వరకు నిరంతరం పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పార్టీ అన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడేది ఎర్రజెండా మాత్రమే అని ప్రపంచంలో అత్యంత కార్మికులు కలిగిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాగు, త్రాగు నీరు కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐకే ఉందన్నారు. ఈ రాష్ట్ర మహాసభలలో గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాట కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కలకొండ సంజీవ, సిపిఐ నాయకులు బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, కొండూరు వెంకటేష్, రోండీ నరసింహ, బోయ అంకులు, దాసరి అంజయ్య, నీల బిక్షపతి, బెదరకోట యాదయ్య, దాసరి యాదయ్య, ఉబ్బు దర్శన్, దాసరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి లక్ష్మమ్మ కుటుంబానికి రావుల రమేష్ సానుభూతి, ఆర్థిక సహాయం

గట్టుప్పల్ వెల్మకన్నె, ఆగస్టు 11



**(ప్రభాత సూర్య):** వెల్మకన్నె గ్రామానికి చెందిన దొడ్డి లక్ష్మమ్మ మరణించిన విషయం తెలుసుకొని, కాంగ్రెస్ పార్టీ గట్టుప్పల్ మండల ఉపాధ్యక్షులు రావుల రమేష్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్.ఆగస్టు11. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీ భీఆర్ఎస్ సీనియర్ నాయకులు,రైతు సమన్వయ కమిటీ సహాయ కార్యదర్శి బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలు మున్సిపాలిటీలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో రైతులు,అభిమానులు ఘనంగా నిర్వహించారు. గజమాలతో వారిని ఘనంగా సన్మానించి వారితో కేక్ కట్ చేయించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తన 50వ జన్మదినం సందర్భంగా తనపై ప్రేమ అభిమానాలను చూపించిన అభిమానులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తొర్పునూరి మల్లేష్ గౌడ్, తొర్పునూరి వెంకటేష్ గౌడ్, తొర్పునూరి శ్రీశైలం గౌడ్, ఉప్మాగుల శ్రీశైలం గౌడ్, సుర్కంటి శంకర్ రెడ్డి, ఉప్మాగుల మురళి, సుర్కంటి ప్రభాకర్ రెడ్డి, ఉప్మాగుల శేఖర్ గౌడ్, తొర్పునూరి శేఖర్ గౌడ్, ఆరుట్ల యాదయ్య, ఆరుట్ల నరసింహ, బోదుల రామచంద్రం,ఆరుట్ల లింగస్వామి లు పుట్టినరోజు వేడుకలలో పాల్గొని బొమ్మిరెడ్డి వెంకటరెడ్డికి 50వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉద్యమకారుల పాదయాత్ర విజయవంతం



**ములుగు, ఆగస్టు 11 ప్రభాతసూర్య:** ఉమ్మడి జిల్లా కేంద్రం హన్మకొండలో వేయిస్థంబాల గుడి నుండి ఏకాశిలా పార్క్ వరకు నిర్వహించిన పాదయాత్ర విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నుండి జిల్లా ఉద్యమకారుల అధ్యక్షులు బోరాల రాజేశ్వర్రావు బోనం ఎత్తుకొని, నిరసన తెలిపాడు వెంకటాపూర్, గోవిందరావుపేట, మంగపేట మండలాల నుండి వచ్చిన ఉద్యమకారులతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కమిటీ తరపున ఈ పాదయాత్రలో పాల్గొన్న ఉద్యమకారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఉత్తమ పాత్రికేయుడు అవార్డు అందుకున్న టి. రమేష్



**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 11 ( ప్రభాత సూర్య) :** హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ కమిటీ ఆధ్వర్యంలో అందించే ప్రతిభ పురాస్కారాలలో సోషల్ సర్వీస్ విభాగంలో ఉత్తమ పాత్రికేయుడు అవార్డు కుత్బుల్లాపూర్ జర్నలిస్ట్ టి రమేష్ కు లభించింది. ఆదివారం రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో మానేపల్లి జ్యువెలర్స్ అధినేత, స్వర్ణగిరి దేవాలయము వ్యవస్థాపకుడు అయినా మానేపల్లి రామారావు, తెలంగాణ ఆర్య వైశ్య ఫెడరేషన్ ఛైర్మెన్ కాల్వ సుజాత ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు ఈ అవార్డు ను అందజేశారు. గత 30 సంవత్సరాలు గా జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజాసమస్యలపై, ఆధ్వవిధంగా జర్నలిస్తుల సమస్యలపై అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. నాటి ఉమ్మడి నల్లగొండ నేడు యాదాద్రి జిల్లలో వార్త, ఆంధ్రజ్యోతి పత్రికలో పనిచేశారు. ప్రస్తుతం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న టి రమేష్ కు బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు రావడం సంతోషంగా ఉందని పలువురు ప్రజాప్రతినిధులు అయనను అభినందించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జీడీమెట్ల సి ఐ జి మల్లేష్ లు జర్నలిస్ట్ టి రమేష్ ను అభినదించారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ పారడైస్ లో విద్యార్థులకు ప్రేరణాత్మక సదస్సు, ఉచిత కంటి పరీక్షల శిబిరం




**కూకట్ పల్లి, ఆగష్టు 11 (ప్రభాత సూర్య) :** లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ పారడైస్ లో ఐత రమేష్ ఆధ్వర్యంలో ఆనందబాగ్, మల్కాజిగిరి స్థానిక మాతృశ్రీ విద్యాలయ విద్యార్థుల అభివృద్ధికి ఊతమిచ్చే ఉద్దేశంతో ప్రేరణాత్మక శిక్షణా తరగతిని, ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9వ, 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ లయన్ శృతి రెడ్డి మోటివేషనల్ ట్రైనర్ విద్యార్థులకు లక్ష్యసాధన, సమయపాలన, స్వీయనమ్మకం, సానుకూల దృక్పథం వంటి అంశాలపై విలువైన విషయాలను వివరించారు. లయన్ సుమన్ వేల్పుల, లయన్ కోలపల్లి,లయన్ ఐత రమేష్, లయన్ శ్రీధర్ చందన్ పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని క్లబ్ అధ్యక్షుడు లయన్ చంద్రమోహన్ నరేసేపల్లి తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సందీప్ ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ పారడై వారికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఈ తరగతిని ఎంతో ప్రేరణగా తీసుకున్నారని చెప్పారు.

## తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వం

మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎలిమిటి నరసింహారెడ్డి



**తుర్కయంజాల్, ఆగస్టు 11, ప్రభాత సూర్య:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల ని ఎలిమినేటి నరసింహారెడ్డి అన్నారు. సోమవారం నూతనంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గం ఉపాధ్యక్షులు నాగరాజు, సురేష్ సాగర్, కే దాసు, గుండ కృష్ణ, ప్రధాన కార్యదర్శి నందగిరి సురేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, కార్యదర్శి సువర్ణ,ఝాన్సీ, శివారెడ్డి, నాగేశ్వర్ చారి, కోశాధికారి నరేందర్ గౌడ్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రధాని మోదీ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అట్టడుగుస్థాయికి చేరవేసేందుకు కృషి చేయాలన్నారు. బీజేపీలో పనిచేసే నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని అన్నారు. నూతన కార్యవర్గం కష్టపడి పనిచేసి వచ్చే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు. పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోసుపల్లి ప్రతాప్, కొత్త రామ్ రెడ్డి, బచ్చిగళ్ల రమేష్, కందాల బలదేవరెడ్డి, నోముల కార్తీక్ గౌడ్, కొంద్రు పురుషోత్తం,కడారి శ్రీలత అనిల్ కుమార్, పలుస శ్రవణ్ గౌడ్, రణదీర్ రెడ్డి, నక్క రవీందర్, ధర వెంకటేష్,మాదుగుల బాలకృష్ణ, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలన టాబ్లెట్లు వేసుకోవాలి

: డాక్టర్ శ్రీలత



**మద్దూర్ ఆగస్టు 11 ప్రభాతవార్త మద్దూరు:** నులిపుర్ల నిర్మూలన కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఆల్బెండజోల్ మాత్రలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వేసుకోవాల్సి వస్తుంది. సోమవారం మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీలత ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలాలు,అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ నులిపురుగులు ఉన్న పిల్లలు పోషకాహార లోపం రక్తహీనతతో అలసిపోయినట్లుగా ఉంటారని,శారీరక మానసిక అభివృద్ధిలో మందకోడిగా ఉంటారని దాని నివారణ కొరకు 1- 19 సంవత్సరాలు గల బాల,బాలికలు ప్రతి ఒక్కరు నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల గురుకుల పాఠశాల వసతి గృహం తనిఖీ

-పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాం రెడ్డి

చౌటుప్పల్ పట్టణ కేంద్రం బంగారిగడ్డ కాలనీలోని



తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల,కళాశాల విద్యార్థుల వసతి గృహాన్ని సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రాం రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ రూమ్స్, టాయిలెట్స్ శుభ్రంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం కల్పించాలని తెలిపారు. విద్యార్థులు బస చేసేటువంటి రూములను పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రిన్సిపాల్ స్మిత కి సూచించారు. 650మంది విద్యార్థులకి స్కావెంజర్స్ ఒక్కరే ఉన్నందున్న శుభ్రత పాటించడంలో ఇబ్బంది జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ దృష్టికి ప్రిన్సిపాల్ తీసుకువచ్చారు. తక్షణమే కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి స్పందించి సిఎస్ఆర్ ద్వారా సేవలు వినియోగించుకొనుటకై పారిశుద్ధ కార్మికులను నియమించుకోవాల్సిన అవసరం ఉండడంతో దివీస్ యాజమాన్యం వారితో మాట్లాడారు. వారు సానుకూలంగా స్పందించి పారిశుద్ధ కార్మికులను కేటాయిస్తామని తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ స్మిత, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భీమగాని యాదయ్య దశదిన కర్మకు హాజరైన చండూరు మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం



**గట్టుప్పల్, ఆగస్టు 11 ప్రభాత సూర్య:** గట్టుప్పల్ బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు భీమగాని యాదయ్య దశదిన కర్మలో చండూర్ మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివంగతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బండారు చంద్రయ్య, కర్నాటి అబ్బయ్య, మాదగాని వెంకటేశం, భీమగాని అంజయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



**నల్గొండ ఆగస్టు 11 ప్రభాత సూర్య** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 52 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

# బాధితురాలి కుటుంబానికి పూర్తి న్యాయం చేస్తాం

**నిందితులకు కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం తరపున చర్యలు..**

**వరకట్న వేధింపులతో ఇటీవల మరణించిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ధైర్యం చెప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ**



**కొండవరం(మొవ్వ):** వరకట్న వేధింపులకు బలైన పల్లికొండ శ్రీవిద్య ఆత్మకు శాంతి చేకూర్చేలా కుటుంబ సభ్యులకు పూర్తి న్యాయం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ భరోసా ఇచ్చారు. ఇటీవల వరకట్న వేధింపులకు ఉయ్యూరులో అత్త వారింటి వద్ద ఈ నెల మూడవ తేదీన మరణించిన పల్లికొండ శ్రీవిద్య వారి కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సోమవారం ఉదయం మొవ్వ మండలం, కొండవరం గ్రామంలో వారి గృహం వద్ద పరామర్శించి, జరిగిన సంఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను బాధితురాలి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు చేపట్టి నిందితులకు కఠిన శిక్షపడేలా బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో రాష్ట్ర మహిళా కమిషన్ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. తమ కుమార్తె చనిపోయేంత పిరికిది కాదని, పూర్తి విచారణ చేపట్టి న్యాయం చేయాలని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కోరారు. అనంతరం ఏపీ మహిళా కమిషన్ చైర్పర్సన్ మీడియాతో మాట్లాడుతూ కొండవరం గ్రామానికి చెందిన పల్లికొండ నాగరాజు, శివ నందీశ్వరమ్మల 23 ఏళ్ల కుమార్తె వివాహం జరిగిన మూడు నెలలకే చనిపోవడం చాలా బాధాకరమన్నారు. భర్తతో పాటు అత్తింటి వారు అదనపు కట్నం కోసం ఆమెను మానసికంగా, శారీరకంగా హింసించి మరణానికి గురిచేసిన వారిని క్షమించరాని తీవ్రమైన నేరంగా పేర్కొంటూ ప్రస్తుతం కేసుకు సంబంధించిన విచారణ పూర్తి కాగానే నిందితులకు కఠిన శిక్ష విధిస్తామన్నారు. విద్యార్థి దశలో ఎంతో ప్రతిభ కలిగి కృష్ణా విశ్వవిద్యాలయం నుంచి ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో బంగారు పతకం సాధించిన శ్రీవిద్య, ప్రైవేట్ కళాశాల నుంచి ఉద్యోగ అవకాశాన్ని పొందడంతో పాటు ఇటీవల రాసిన ఆర్ ఆర్ బి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి తన సత్తా నిరూపించుకుందని, ఎంతో బంగారు భవిష్యత్తు కలిగిన ఆమె జీవితం విషాదకరంగా ముగియటం జీర్ణించుకోలేని సంఘటన అన్నారు. ఏ ఆడపిల్లకైనా పెళ్లి అనేది ఎన్నో ఆశలు, కలలతో కొత్త జీవితాన్ని ప్రసాదిస్తుందని, అయితే కాళ్ల పారాణి ఆరకముందే అత్తింటి వారి వరకట్న వేధింపులకు గురై విషాదంతో మరణించడం చాలా బాధాకరమన్నారు. బాధితురాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుపై జాప్యం చేయకుండా పోలీసులు వెంటనే స్పందించి కేసు నమోదు చేశారని, ప్రస్తుతం కేసు విచారణ కొనసాగుతోందని, దీనిని మరింత వేగవంతం చేసి బాధితురాలి కోరిక మేరకు నిందితులకు కఠిన శిక్షపడేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో మరి ఏ మహిళకు ఇలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకు, అత్తింటి వారింట్లో ఆడపిల్లలకు ఎదురయ్యే సమస్యలను తల్లిదండ్రుల దృష్టికి తీసుకురావాలని, అందుకు రక్షణ కల్పించడానికి వన్ స్టాప్ సెంటర్లు, మహిళా పోలీస్ స్టేషన్, మహిళా కమిషన్ వంటివి అండగా ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆడపిల్లలు ఫిర్యాదు చేయడంలో సంకోచించవద్దని, సమస్యలను ఎదుర్కోవడంలో ధైర్యంగా ఉండాలని, సొంత కాళ్ళ మీద నిలబడేందుకు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్, డి.ఎస్.పి ధీరజ్ వినీల్, తహసిల్దార్ మస్తాన్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు తదితరులు ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ తో పాటు ఉన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య**



**హైదరాబాద్ :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎట్టి పరిస్థితులలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్నికలకు వెళ్లాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాం. 18 బిసి సంఘాల సమావేశం జరిగింది. ప్రభుత్వం ఘర్షణ వైఖరితో కాకుండ ప్రత్యామ్నాయ పద్ధతి ఆలోచించి రిజర్వేషన్లు పెంచే మార్గాలు ఆలోచించాలి. కేంద్రంపై యుద్ధం ప్రకటించి ధర్నాలు చేస్తే సరిపోదు. దీ సంఘాలు, ప్రజాసంఘాలు చేయవలసిన కార్యక్రమం బీసీ రిజర్వేషన్లు సాదించాలంటే, పాసుకూలంగా కేంద్రంలో ఉండి అఖిలపక్షం తో అన్నీ రాజకీయ పార్టీలతో మాట్లాడి పరిష్కరించాలి - సాధించాలి. కేంద్రంలో ఘర్షణ వైఖరితో ఉండడం, కేంద్ర మంత్రులను విమర్శించడం లాంటి చర్యలు రిజర్వేషన్లు సాధించడానికి ఎలా సాధ్యం ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్ సాధించడానికి మార్గాలు పితకాలి ఘర్షణ వైఖరి కాదు. అవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేక సమస్య ఎక్కదారి పట్టించడానికి ప్రయత్నం చేస్తుంది. కేంద్రంపై వ్యతిరేక ప్రచారం చేస్తుందని ప్రజలు భావిస్తున్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకొని ప్రయత్నం చేస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరిపే అధికారం ఎవరికి యుంది. రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. బీసీ రిజర్వేషన్లు కూడా నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ ఎవరు చేసారు. కాంగ్రెస్ చేసింది. అమలు చేసే భాధ్యత కాంగ్రెసుది. బిజెపి పై పెట్టి తప్పించుకొనే ఆలోచన మానుకోవాలి. అన్ని పార్టీల మద్దతు కూడా తీసుకొని 42 శాతం రిజర్వేషన్ సాదించాలి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డి6, టి6, ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశాడు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయమైన సమస్యలు భావిస్తే సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీలు, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారమైన న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు అసెంబ్లీలో చట్టం చేశారు జీవో తీయకుండా కోర్టు కొట్టి వేస్తుందని ఊహాగానాలతో పెండింగ్లో పెట్టారు. జీవో తీసి ముందుకు వెళ్ళాలి. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు, సి. రాజేందర్, భూపేష్ సాగర్, రమాదేవి, నిఖిల్, ప్రవీణ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీ ప్రణాళిక తో కరీంనగర్ అభివృద్ధి మానేరు రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేస్తాం



**కరీంనగర్ :** నగరంలో మిగిలిపోయిన పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణశాతవాహన యూనివర్సిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి. ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలతో కలిసి పలు అభివృద్ధి పనుల ప్రారంభం. సుడా వాణిజ్య భవన సముదాయ నిర్మాణం, ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన. పకడ్బందీ ప్రణాళికతో కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ఒక మాడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన సుడా వాణిజ్య భవన సముదాయ నిర్మాణం, ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ హాజరయ్యారు. దాదాపు 4.79 కోట్లతో మౌలిక వసతుల కల్పన. ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళున్నామని పేర్కొన్నారు. నాలుగు కోట్లతో సుడా వాణిజ్య భవన నిర్మాణాన్ని చేపడుతు న్నామని తెలిపారు. ప్రస్తుతం రెండు కోట్లు మంజూరు అయ్యాయనీ, వాటితో పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ పనులు 79 లక్షలతో చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించిన పనులు నాణ్యతతో చేపట్టేలా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని సూచించారు. పనులు వేగవంతంగా చేపట్టి త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నగరంలో మిగిలిపోయిన పనులకు ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామనీ, ఆ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చూస్తామన్నారు. అదేవిధంగా కరీంనగర్ కు తలమానికంగా నిలిచే మానేర్ రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ శాతవాహన యునివర్సిటీ లో తాము ఏర్పాటు చేసిన గ్రూపులతోనే యూనివర్సిటీ రన్ అయిందనీ, తమ ప్రభుత్వం వచ్చాక శాతవాహన యూనివర్శిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, మహేశ్వర్ మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, మృత్యుంజయం, జిల్లాఅధికారులు, , మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పదవి ముఖ్యం కాదు.. అవినీతి రహిత పాలన అందించాలి

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**హైదరాబాద్ :** మంత్రి పదవి ఇస్తామన్న హామీని అధిష్టానం అమలు చేయలేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మంత్రి పదవి హామీ వాస్తవమేనని తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చెప్పారని అన్నారు. భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పందించారు. రాష్ట్ర ముఖ్యనేతలు అడ్డుకుంటూ, అవమానిస్తున్నారన్న వాస్తవాన్ని మీడియా ద్వారా ప్రజలకు వివరించిన భట్టికి ధన్యవాదాలు తెలియజేశారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని, తెలంగాణ సమాజ ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన ఉండాలని ఆశిస్తున్నాని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సర్కారు అమలు చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని కోరుతున్నానని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి సాయం చేస్తాం : భట్టి

**హైదరాబాద్:** రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా సాయం అందిస్తున్నామని తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. సివిల్స్ కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని అన్నారు. ప్రజాభవన్ రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ద్వారా చెక్కుల పంపిణీ చేశారు. సివిల్స్- 2025 మెయిన్స్ కు ఎంపికైన అభ్యర్థులకు రూ. లక్ష చెక్కుల పంపిణీ అందజేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్- 2024 విజేతలకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి భట్టి విక్రమార్క, కోమటి రెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మీరు ముందుకు వెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు. విజయవంతంగా రెండో సంవత్సరం ఈ పథకం అమలు చేస్తున్నామని, రూ. లక్ష చెక్కును అభ్యర్థులకు అందిస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఇంజనీరింగ్ క్లాసులు ప్రారంభం

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈఏపీసెట్ కౌన్సెలింగ్ పూర్తయ్యింది. బీటెక్‌లో కోర్సులు, సిలబస్ నవీకరణకు సంబంధించి జేఎన్‌టీయూ రెగ్యులేషన్-2025ను జేఎన్టీయూ ఇటీవల జరిపిన సమావేశంలో అధికారులు ఆమోద ముద్ర వేశారు. అన్ని యూజీ, పీజీ కోర్సులకు సంబంధించి సిలబస్‌లో మార్పులు, కోర్సు అమరిక (స్ట్రక్చర్) ముసాయిదాపై ఇందులో చర్చించారు. రాష్ట్రంలోని అన్ని గుర్తింపు పొందిన ఇంజినీరింగ్ కాలేజీల నుంచి సూచనలు స్వీకరించి, సిద్ధం చేసిన తుది నివేదికను అకడమిక్ అండ్ ప్లానింగ్ విభాగం సమావేశంలో సమర్పించారు. ఈ సమావేశంలో తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలను అధికారులు ఆమోద ముద్ర వేశారు. ఈ విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్ ఫస్ట్ ఇయర్‌లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు సోమవారం నుంచి క్లాసులు ప్రారంభమయ్యాయి. జేఎన్‌టీయూహెచ్‌లో పార్ట్‌టైం పీహెచ్‌డీ కోర్సులకు సెప్టెంబరు 12వ తేదీ నుంచి 14 వరకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తారు. మొత్తం 1200 మంది ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా ఎన్‌ఐటీలు, ట్రిపుల్ ఐటీలు తదితర విద్యాసంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి తొలి విడత సీట్ల కేటాయింపు పూర్తయ్యింది. ఈ మేరకు సెంట్రల్ సీట్ అలకేషన్ బోర్డు (సీశాబ్) సీట్లు కేటాయించింది. జోసా కౌన్సెలింగ్ తర్వాత దాదాపు 13,727 సీట్లు మిగిలిపోయాయి. అందులో ఎన్‌ఐటీల్లో 4,500, ట్రిపుల్ ఐటీల్లో 3 వేల వరకు సీట్లు ఉన్నాయి. మిగిలినవి స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ (స్పా), కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నడిచే ఇతర సాంకేతిక విద్యా సంస్థల్లో ఉన్నాయి. వాటిని భర్తీ చేసేందుకు సీశాబ్ 3 విడతల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తోంది. అయితే తాజాగా నిర్వహించిన తొలి విడతలో అన్ని సీట్లను కేటాయించినట్లు సమాచారం. ఈ కోటాలో 1,595 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో 1,515 మందికి సీట్లు కేటాయించినట్లు సీశాబ్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఉమామహేశ్వర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు.

## మైనర్ బాలికతో నాలుగో పెళ్లి... కానిస్టేబుల్ పై కేసు

**నల్గొండ :** సూర్యాపేట జిల్లాలో ఓ పోలీస్ కానిస్టేబుల్ నిత్య పెళ్లి కొడుకుగా మారాడు. అవకాశం దొరికితే చాలు పెళ్లి పీటలు ఎక్కుతున్నాడు. ఓ మైనర్ బాలికను సైతం కానిస్టేబుల్ వివాహం చేసుకోవడంతో కథ అడ్డం తిరిగింది. ఉన్నతాధికారుల దృష్టికి విషయం వెళ్లడంతో విచారణకు ఆదేశించారు. నడిగూడెం పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ కృష్ణంరాజు ఇప్పటి వరకు నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నట్లు సమాచారం. ఇదే క్రమంలో మూడవ వివాహం ఏడాది కిందట సూర్యాపేట మండలానికి చెందిన ఓ మైనర్ బాలికతో జరిగినట్టు తెలుస్తోంది. ఈ విషయం ఇటీవల సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. బాలిక ప్రస్తుతం సూర్యాపేట పట్టణంలో నివసిస్తున్నట్టు సమాచారం. బాలికతో పెళ్లి జరిగినట్లు సోషల్ మీడియాలో జరిగిన ప్రచారం సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ దృష్టికి రావడంతో ఆయన విచారణకు ఆదేశించారు. మునగాల సీఐ రామకృష్ణారెడ్డిని విచారణ అధికారిగా నియమించారు. ఆయన బాలిక నివాసానికి వెళ్లి వివరాలు సేకరించినట్టు తెలుస్తోంది. ఇక కృష్ణంరాజుపై ఇదే మొదటిసారి ఆరోపణలు కాదు. గతంలో తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న సమయంలో ఇసుక వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణల నేపథ్యంలో ఆయనను సస్పెండ్ చేశారు. అనంతరం ఆయనను నడిగూడెం స్టేషన్‌కు బదిలీ చేశారు. ప్రస్తుతం ఆయన సూర్యాపేట కలెక్టరేట్‌లో డిప్యుటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్నారు. తాజాగా మైనర్ బాలికతో వివాహం నిబంధనలకు విరుద్ధమని, దీనిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసేందుకు చేసి చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులు భావిస్తున్నారు. మూడు రోజుల నుంచి సోషల్ మీడియాలో మైనర్ బాలికతో వివాహం వ్యవహారం వైరల్ కావడంతో కానిస్టేబుల్ కృష్ణంరాజు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు.

## ఉగ్రవాద నిర్మూలనే "ఆపరేషన్ సింధూర్" సురభి వాణి దేవి ఎమ్మెల్సీ

**"ఆపరేషన్ సింధూర్ "కవిత్వ సంకలనం ఆవిష్కరణ**

**హైదరాబాద్ :** పీ. వీ. సాహిత్య పీఠం. కరీంనగర్. ఉ శరత్ సాహితీ కళా స్రవంతి, కరీం నగర్ సంయుక్త ఆధ్వర్యంలో డా. సబ్బని లక్ష్మీనారాయణ గారి సంపా దకత్వంలో వెలువడిన 'ఆపరేషన్ సిం దూర్' కవిత్వ సంకలనం ఆవిష్కరణ కార్యక్రమం ఈ నెల 7న గురువారం నాడు మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ వెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ కాలేజీలుమాదాపూర్, హైదరాబాద్ నందు జరిగింది. ప్రముఖ కవి సంకేపల్లి నాగేంద్రశర్మ సభాధ్యక్షత వహించిన కార్యక్రమానికి శ్రీమతి సురభి వాణి ఎమ్మెల్సీ గారు, ముఖ్య అతిథిగా వచ్చి పుస్తకమును ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఇప్పటి తరం దేశభక్తి గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని అన్నారు. దేశభక్తి అంటే ఎవరి పనిని వారు క్రమ శిక్షణయుతంగా చేయడమే అని చెప్పారు. ఆమె రేషన్ సింధూర్ ఘటన లో మన దేశం చూపిన శౌర్యంను స్ఫూర్తిగా నేటి విద్యార్థులు తీసుకోవాలని చెప్పారు.

## గ్రామీణ యువతకు ఈ-కామర్స్ శిక్షణ

**విస్తరణ కోసం కృషి చేస్తున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గ్రామీణ యువతకు ఈ-కామర్స్ (ఆన్‌లైన్ వ్యాపారం) శిక్షణను మరింత విస్తరించాలని కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖను కోరారు. ఈ విషయం పై ఆమె లోక్‌సభలో ఎంపీ ప్రశ్నించారు. ఈ మేరకు కేంద్ర మంత్రి జయంత్ చౌదరి గారు సమాధానం ఇచ్చారు. 2022-23లో వరంగల్‌లో 170 మంది యువతకు ఆన్‌లైన్ వ్యాపారం, డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణలో 2025 జూలై వరకు 25 వన్ ధన్ వికాస్ కేంద్రాల ద్వారా 1,461 మందికి శిక్షణ ఇచ్చి, గిరిజన కుటుంబాలకు ఆదాయం పెంచమన్నారు. 2025-26లో 30 మందికి సౌర విద్యుత్ వ్యాపారంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మార్కెట్ యాక్సెస్ కోసం 2024 ఆగస్టు 13న ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ాఔఆఅ), గవర్నమెంట్ ఈ-మార్కెట్‌ప్లేస్ (ఉవఓ)తో ఒప్పందాలు కుదుర్చుకున్నామని పేర్కొన్నారు.





# ఉబికే పరువాలతో కైపెక్కిస్తున్న తమన్నా భాటియా


# ఆ గెలుపు నాగ్ దే. టాలీవుడ్ చరిత్రలో తొలిసారి!

అక్కినేని నాగార్జున అకస్మాత్తుగా అన్ని సోషల్ మీడియా వేదికలపైనా వైరల్‌గా మారారు. దీనికి కారణం ఆయన తాజాగా నటించిన కూలీ సినిమా.. త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమా ఇప్పటికే టీజర్ లాంచ్ అయి సూపర్ డూపర్ హిట్ అంచనాలను అందుకుంది. మరీ ముఖ్యంగా ఈ టీజర్‌లో నాగార్జున లుక్ బాగా క్లిక్ అయింది. నాగార్జున తన సినీ జీవితంలో తొలిసారిగా విలన్ గా నటిస్తుండడం దక్షిణాది ప్రేక్షకుల్లో ఉత్కంఠ రేకెత్తిస్తోంది. అందుకు తగ్గట్టే నాగార్జున రోల్ అత్యంత స్టైలిష్‌గా తీర్చిదిద్దినట్టు తెలుస్తుండడం కూడా నాగ్ అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచేసింది. నిజానికి ఈ సినిమా లో విలన్ పాత్ర ను ఎంచుకోవడం పట్ల మొదట్లో నాగ్ ఫ్యాన్స్ కొంత ఇబ్బంది పడ్డారనేది నిర్వివాదం. అయితే తాజా అప్ డేట్స్‌తో వారిలో కూడా ఫుల్ జోష్ కనిపిస్తోంది. ప్రీ రిలీజ్ వేడుకలో నాగార్జున తన వయసులో సగం తగ్గిపోయినట్టు కనపడ్డారు. అంతేకాకుండా లోకేష్ కనగరాజ్ తన పాత్రను అద్భుతంగా తీర్చిదిద్దారని నాగ్ స్వయంగా చెప్పడం, తాను నాగార్జున అభిమానినని లోకేష్ అనడం... కూడా అభిమానుల్లో ఉత్సాహం నింపింది. ప్రీ రిలీజ్‌లో నాగ్ లుక్, ఆయన మాటలు ఆయన గురించి తలైవా రజనీ కాంత్ పొగడ్తలు... సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. ముఖ్యంగా టీజర్‌లో నాగార్జున తన హెయిర్‌ని కుడి చేత్తో వెనక్కి తోస్తున్న బిట్‌ను ఫ్యాన్స్ తెగ వైరల్ చేస్తున్నారు. ఏతావాతా కూలీ సినిమా విడుదలకు ముందే ఒక విషయం మాత్రం రూఢీ అయిపోతోంది. ఈ సినిమాలో నాగార్జున పాత్ర అనూహ్యంగా ఉండబోతోందని. రజనీకాంత్ లాంటి వీర మాస్ హీరోకి సమ ఉజ్జీగా ఆయన తెరపై విలన్ రోల్‌లో దుమ్మురేపనున్నారని. ఈ నేపథ్యంలో మరోసారి సీనియర్ హీరోల పాత్రల ఎంపిక ప్రస్తావనకు వస్తోంది. ప్రస్తుతం నాగార్జునతో పాటు ఆయన సమకాలీకులు ఒకనాటి అగ్ర హీరోలు ముగ్గురు ఇంకా ఫుల్ యాక్టివ్‌గా ఉన్న విషయం తెలిసిందే. అయితే వీరెవరూ సాహసించని రీతిలో నాగార్జున తన పాత్రల ఎంపికను అమాంతం మార్చుకుని ఈ విషయంలో అందర్నీ దాటేశారు. సీనియర్ హీరోల్లో నాగార్జున గ్లామర్‌తో పోటీపడే వారు ఎవరూ లేరనేది నిజం. అయినప్పటికీ వయసుకు తగ్గట్టుగా మార్పు చేర్పులు చేసుకుంటున్నారు. కుబేర సినిమాలో డీ గ్లామర్ రోల్ పోషించి, కూలీ లో ఏకంగా విలన్ పాత్రకు కూడా సై అనడం ద్వారా ఒక నటుడికి సినిమా కలెక్షన్లు, ఇమేజ్‌లు మాత్రమే కాదు వైవిధ్య భరిత పాత్రల్లో నటించానన్న తృప్తి కూడా చాలా అవసరమని చెప్పకనే చెప్పారు. నిన్నే పెళ్లాడుతా తో గ్రీకు వీరుడి ఇమేజ్ తెచ్చుకుని వెంటనే అన్నమయ్య లాంటి పాత్ర చేసిన నాటి దమ్మూ ధైర్యం, తెగువనే ఇప్పటికీ చూపిస్తున్నారు నాగార్జున. అందుకే.. టాలీవుడ్ చరిత్ర లో తొలిసారిగా... సినిమా విడుదల కాకముందే జనం మనసులు గెలిచిన విలన్ అనిపించుకుంటున్నారు.

# డేటింగ్ రూమర్స్‌పై మృణాల్ ఠాకుర్ క్లారిటీ

సినిమా ఇండస్ట్రీలో హీరోహీరోయిన్ల గురించి ఎప్పటికప్పుడు ఏదో ఒక రూమర్ వినిపిస్తూనే ఉంటుంది. కొన్నిసార్లు లైట్ తీసుకునేలా ఉంటాయి. కొన్నిసార్లు మాత్రం నిజమేనేమో అనిపిస్తాయి. కొన్నిరోజుల క్రితం అలా.. ధనుష్-మృణాల్ డేటింగ్‌లో ఉన్నారనే ఓ రూమర్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఒకటి రెండు వీడియోలు కూడా వైరల్ కావడంతో ఇది నిజమేనని అందరూ అనుకున్నారు. అయితే ఈ డేటింగ్ పుకార్లకు బలం చేకూర్చేలా కొన్ని విషయాలు కనిపించాయి. ధనుష్ ప్రస్తుతం భార్య నుంచి విడాకులు తీసుకుని సింగిల్‌గానే ఉంటున్నాడు. అలాంటిది మృణాల్.. రీసెంట్‌గా జరిగిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' ప్రీమియర్?లో ధనుష్‌తో చనువుగా కనిపించడం, అలానే ధనుష్ అక్కలు ఇద్దర్ని ఇన్ స్టాలో మృణాల్ ఫాలో అవుతుండటం లాంటివి చూసి డేటింగ్ నిజమని అందరూ భావించారు. ఇప్పుడు ఈ విషయమై స్వయంగా మృణాల్ ఠాకుర్ స్పందించింది. అసలెం జరిగిందో చెప్పుకొచ్చింది. 'ధనుష్ నాకు మంచి ఫ్రెండ్ మాత్రమే. ఈ రూమర్స్ గురించి నాకు కూడా తెలుసు. నిజం చెప్పాలంటే అవి చాలా ఫన్నీగా అనిపించాయి. 'సన్ ఆఫ్ సర్దార్ 2' ఈవెంట్‌కి ఆయన రావడాన్ని అందరూ తప్పుగా అర్థం చేసుకున్నారు. ధనుష్-అజయ్ దేవగణ్ క్లోజ్ ఫ్రెండ్స్.  అజయ్ పిలిస్తేనే ధనుష్.. ఆ కార్యక్రమానికి వచ్చాడు. మా ఇద్దరం కలిసి కనిపించినంత మాత్రాన మా మధ్య ఏదో జరుగుతున్నట్లు కాదు' అని మృణాల్ చెప్పుకొచ్చింది. సీరియల్స్ నుంచి సినిమా హీరోయిన్‌గా మారిన మృణాల్.. 'సీతారామం' సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. తర్వాత 'హాయ్ నాన్న'తో మరో సక్సెస్ అందుకుంది. కానీ విజయ్ దేవరకొండతో చేసిన 'ఫ్యామిలీ స్టార్' ఫ్లాప్ అయింది. అప్పటినుంచి హిందీలోనే వరస సినిమాలు చేస్తోంది. కానీ అన్నీ ఫెయిల్ అవుతూ వస్తున్నాయి. లేటెస్ట్‌గా వచ్చిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' కూడా ఫ్లాప్ అయింది.






# టైగర్ ష్రాఫ్ 'బాఘీ 4' టీజర్ విడుదల

బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బాఘీ 4'. ఈ సినిమాకు కన్నడ దర్శకుడు ఎ. హర్ష దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాత సాజిద్ నడియావాలా కథ, స్క్రీన్‌ప్లేను అందించడంతో పాటు నిర్మాతగా వ్యవహరించాడు. ఈ చిత్రం సెప్టెంబర్ 5, 2025న విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. 'బాఘీ' ఫ్రాంఛైజీలో రాబోతున్న నాలుగో చిత్రమిది. ఇందులో సంజయ్ దత్ విలన్‌గా నటిస్తుండగా.. సోనమ్ బజ్వా, హర్నాజ్ సంధు ముఖ్య పాత్రల్లో నటించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.